ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—77126
Regd. No. H/SD-6 ఉదయం ★
Largest Circulated Telugu Daily Published From The Capital

సంక్రాంతి వంకుగట్ట క్రొత్తగా వచ్చాయి
సూటింగులు, షర్టింగులు, చీరలు
మరియు డ్రెస్‌మెటీరియల్స్ విచ్చేయండి
భోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జాన్తి పోస్టాఫీస్ ఎదుట, పత్తర్ గట్టి, హైదరాబాద్
ఫోన్: 41482
ప్రత్యేకంవలతిన భోటాయ్
సాధన
ఇక్స్‌టైల్ మిల్స్(ప్రైవేట్)లిమిటెడ్, బాంబే

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఇబ్బంది లేకుండా మంచిసర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
గిల్స్ అండ్ పంపోక్ తయారీదారులు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
కం. 1 మ్యా లోయిగూడ, సికింద్రాబాద్.
ఫోన్: 77797.

113329

సంపుటి: 15 సంచిక 101 • సికిందరాబాద్ 11—1—1975 శనివారం • 4 పేజీలు: 18 పైసలు

కాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికి నియోజకవర్గ కమిటీల ఏర్పాటు

విద్యార్థులలో అసంతృప్తి హింసాధోరణులపై ప్రధాని, బారువాచర్చలు

ఢిల్లీ కళాశాలల అధ్యాపకులతో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10 (పి. టి. ఐ)

విద్యార్థులలో అలముకొన్న అసంతృప్తి నివిధ లక్ష్యాలు సాధనకై రాజ్యాంగేతర పద్ధతులను అనుసరిస్తున్నందువల్ల ఉత్పన్నమైన సమస్యలు మండి ఢిల్లీ కళాశాలల అధ్యాపకులతో జరిపిన రహస్య సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షులు డి. కె. బారువా చర్చించారు.

విద్యార్థులలో పెరుగుతున్న హింసాధోరణులను వివిధ జాతీయ సమస్యలను ఈ సమావేశంలో తర్చించారని తెలుస్తున్నది.

పార్లమెంటుసభ్యులు హోమ్‌మంత్రి పి. పి. దక్ కథనాన్ని అనుసరించి ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపకులపతి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఉపకులపతి కళాశాల అధ్యాపకులు 50 మంది ఈసమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కళాశాల ప్రతినిధులు పాల్గొనడానికి అనుమతి ఇవ్వలేదు. ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమావేశంలో ఏమి చెప్పారో వివరాలు తూడా వెలడించలేదు. శ్రీమతి గాంధీ ఏమని సిమ్మాలు సేపు ప్రసంగించారని తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ శిబిరం నిర్ణయాల అమలు చర్యలపై వి. బి. రాజు వివరణ

హైదరాబాదు జనవరి 10 (పి. టి. ఐ)

రాష్ట్రంలోని 42 లోకసభ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి చొప్పున వెంటనే 42 "నియోజకవర్గ కమిటీ"లను ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించినది పార్టీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈనిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ పనుకుబడిని, ఆయన ఉద్యమ వ్యాపిని నిరోధించే ముఖ్యోద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటుచేయాలని నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ కీలక శిబిరంలో నిర్ణయించారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సంక్రాంతి తర్వాత కమిటీల పేర్లను ప్రకటిస్తారు.

ఈ కమిటీలు జారీయెత్తున ప్రజలను కలుసుకుని, రాజకీయ రంగంలో ప్రజలు తున్న ప్రజాస్వామిక వ్యతిరేక ధోరణుల సమాచారాన్ని వారికి తెలియపరుస్తాయని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. వి. రాజు వివరించారు.

పత్రికా విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పి. వి. రాజు, శ్రీ పి. వెంకటనారాయణ ఈ కొత్త కమిటీలను ఆకస్మిక ఎన్నికలకు పార్టీ సిద్ధపడు ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేయడం లేదని అన్నారు.

జిల్లాలో ఇప్పుడున్న 21 జిల్లాకాంగ్రెస్ కమిటీలు చాలా పెద్దవిగా ఉన్నందువల్ల ప్రజలకు సన్నిహితంగా వెళ్ళి సమర్థవంతంగా పనిచేయడానికి వీలు ఉండటంలేదని వారు వివరించారు.

దేశంలో నేడు ఆర్థికంగా ఉన్న కీలక పరిస్థితి ప్రజాస్వామ్య వ్యతిరేక అంధోళనలు జయలేదానికి అనువుగా ఉన్నదని నాగార్జునసాగర్ శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుర్తించారని శ్రీ రాజు చెప్పారు.

పత్రికలలో అనేక కథనాలువల్ల ఉన్న అసంతృప్తిని ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వినియోగించుకుంటాయని శిబిరం గుర్తించినది ఒక వంక జనసామాన్యంతో పాటుగా, రాజకీయంగా చైతన్యం బాగా పెరిగినది, రెండవవంక సామాజిక ఆర్థిక అభివృద్ధి స్థాయి సంస్థాగతమైన లోపాల కారణంగా తగినంతగా పెరగలేదు ఈ స్థితికి పరిష్కారం తనిపెటడమే ఇప్పుడు ఎదురవుతున్న రాజకీయ సమస్య. ఈ కష్టతిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ పూనుకున్నవారి అమలులో తోడ్పడడానికి శ్రీ వెంకట నారాయణ నాయకత్వంలో ఉప గుర్తు పట్టుబడగల మానిటర్ కమిటీ ఒకటి ఏర్పాటుచేయడానికి శిబిరం నిర్ణయించినది.

ఆకమిటీలో వెంకట నారాయణతోపాటు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రెవెన్యూ మంత్రి శ్రీ పి నరసారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్రీ వి. బి. రాజు సభ్యులు.

ఈ మానిటర్డ్ పూనుకున్నారిలో అమలు ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ మధ్య మధ్య సమీక్షకూడా చేస్తూఉంటాయి.

పూనుకున్నవారిలో, పార్టీ ఇతర కార్యక్రమాలు అమలు విషయంలో సాధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి శిబిరానికి ఒక నివేదిక సమర్పించారు.

ఆర్థిక నిపుణుల కమిటి

రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ప్రగతి బాగా మందగించడానికి కారణాలను పరిశీలించి, వేగాన్ని పెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం త్వరలోనే ఒక ఆర్థికనిపుణుల కమిటిని నియమిస్తుంది.

ఆర్థిక వ్యవసాయ ద్రవ్యోల్బణం ప్రజాస్వామ్యాన్ని అరికట్టడానికి దళాలు తీసుకోవలసిన అవసరమని నాగార్జునసాగర్ శిబిరం నొక్కి చెప్పినది.

పై "ఆర్థిక మండలి" ఆర్థిక నిపుణులు ఆత్యుదయ భావాలుకల పారిశ్రామికులు కార్మిక నాయకులు, రాజకీయార్థిక వ్యవహారాలలో నైపుణ్యంకల రాజకీయజ్ఞులు ఉంటారు.

గాంధేయ బాటలో స్వాతంత్ర్య సమరం రోజులలో కాంగ్రెస్‌వాదులకు ఉన్న ప్రతిష్ఠను తిరిగి సంపాదించడానికి యత్నించాలని శిబిరం వర్చలలో అభిప్రాయం వ్యక్తమైనదని శ్రీ రాజు తెలిపారు.

పార్టీ సభ్యులు మహాత్ముడు, జవహర్‌లాల్ నెహ్రూ లోపించిన నైతిక సూత్రాలను ప్రచారం జేయడమేగాక స్వయంగా వాటిని అచ్చరణగా ఆచరించాలని శిబిరంలో పాల్గొన్నవారు అభిప్రాయపడినట్లు ఆయన వెల్లడించారు.

జయప్రకాశ్ అనుకూల ప్రకటనలు చేసే కాంగ్రెస్ వారిపై చర్య

పీ.సీ.సీ. అధ్యక్షుడు వెంకటనారాయణ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 10

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌కు అనుకూలమైన భావాలను వ్యక్తపరచే కాంగ్రెస్ వారుంటే "అవసరమైన, వీలైన" చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి వెంకటనారాయణ అన్నారు.

నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ కీలక శిబిరం నిర్ణయాలను పత్రికలవారికి వెల్లడిస్తున్న సమయంలో శ్రీ వెంకటనారాయణ ఒక పత్రిక సమావేశమిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కాంగ్రెస్‌వాదు లెత్తకూ బలపరచడానికి వీలు లేదని అన్నారు

రాష్ట్రంలో బీహార్ తరహా ఉద్యమం ప్రారంభం కావాలని శ్రీ తిమ్మారెడ్డి పాలకొల్లు స్వాతంత్ర్య సమరయోధుల సభలో అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఎ.ఐ.సి.సి సభ్యుడుగనుక కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆయనపై చర్య తీసుకోవలసి ఉంటుందని అన్నారు

పాలకొల్లు సభ జరగడం, సి. పి. ఐ, సి. పి. ఎం., కార్మికులతోసహా అన్ని పక్షాలు కలిసి ఏర్పాటు చేసింది గవర్నరుకి వినతిపత్రం ఇవ్వడానికి కూడా నిర్ణయించినట్లు శ్రీ వెంకటనారాయణ తెప్పారు.

పాలకొల్లు సభ తీర్మానాలు గురించి తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం తన అధ్యక్షతతో జనవరి 8 న ఒక సలహా సమావేశాన్ని ఏర్పాటు చేసినదని, ఆ సంగం స్వాతంత్ర్యయోధుల సంక్షేమ వ్యవహారాలను చూస్తున్నదని, స్వాతంత్ర్యయోధులకు జనవరి 26 రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కల్పించినదని అన్నారు. మరికొన్ని అంశాలపై పరిశీలన జరుగుతున్నదని తూడా అన్నారు.

పార్టీలో ఐక్యతను కాపాడటానికి బాయ ప్రయత్నం చేయడంలేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ మదన్‌మోహన్ చేసిన విమర్శ గురించి ప్రస్తావించగా "ఆ పెద్దమనిషి గడచిన 18 నెలల్లో పక్షం లంచడ. కాని, తను మళ్ళీ అధికారంలోకి రావడం కూడా ఆయన చేసిన అభివృద్ధి అనే విషయం అందరికీ తెలుసునన్నది

"ఆయన చేసిన అభివృద్ధి ప్రకటన మాని తాను అభ్యర్థుకు, దిగ్భ్రాంతి కూడా కలిగాయి" అని అన్నారు.

బీహార్ సమస్యపై నేడు తిరిగి ఉన్నత స్థాయి సమాలోచనలు

న్యూఢిల్లీ జనవరి 10 (పి. టి. ఐ)

బీహార్ రాజకీయవ్యవస్థగురించి ఉన్నత స్థాయి సమావేశంలో నేడిక్కడ తిరిగి సమాలోచనలు జరిగాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ పి సి.సి అధ్యక్షుడు శ్రీ కేదారం ప్రోద్గా జరిపిన చర్చల్లో పాల్గొన్నారు.

శ్రీ కేసరి పోరుపోలియోలేని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో కూడా చర్చలు జరిపారు.

సీ.బీ.ఐ ప్రధాన అధికారి సేన్ సమస్తిపూర్ చేరిక

సమస్తిపూర్, జనవరి 10 (పి.టి.ఐ)

సీ.బీ.ఐ ప్రధానాధికారి శ్రీ డి సేన్ న్యూఢిల్లీనుండి నేడిక్కడికి విమానంలో చేరుకున్నారు

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హత్యకు కారణమైన బాంబు పేలుడుపై స్థానిక విచారణ జరుపడానికి ఆయన ఇక్కడికి వచ్చారు

బాంబు పేలుడులో మరణించిన ఒక రెల్వే ఉద్యోగి శ్రీ జార్ కె. పి. గోర్డ్ రి ఆ ఆర్థాలు తీసిన తూనీరు ఆయన తీసిన ఆయన ఆయన పిల్లవాడి పిట్టు తెలుస్తున్నది

నేడు నగరానికి ప్రధాని ఇందిర, జగజీవన్‌రామ్ రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 10

ఈక్కడికి 258 కిలోమీటర్ల దూరంలోగల పటన్‌చెర్వులో శనివారం ఉదయం 10.30 సమయానికి నిలు పాంతాల పంటల అంతర్జాతీయ పరిశోధనాసంస్థ భవనానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ శంకుస్థాపన చేస్తారు

బేగంపేట విమానాశ్రయానికి ఆమె ఉదయం 9.30 గంటలకు వస్తారు పటన్‌చెర్వులో పంట పాంతాల పంటల పరిశోధన సంస్థ భవనానికి శంకుస్థాపన చేసినతర్వాత మధ్యాహ్నం 12.15 గంటలకు మంగళూరు వెళతారు

శనివారం ఉదయం మరునుండి ఈక్కడికి సమీప్య గంధ వ్యవసాయమంత్రి జగజీవన్ రామ్ రాత్రి హైదరాబాద్‌లో మరలు మూడు గంటలకు మెక్కల సంరక్షణ కేంద్ర శిక్షణాసంస్థ భవనానికి శంకుస్థాపన చేస్తారు

ఉదయం 10.30 గంటలకు జగజీవన్ సంస్థ రాష్ట్రీయాల 87వ జయంతి సమావేశానికి శ్రీ జగజీవన్‌రాం ప్రారంభోత్సవం చేస్తారు

ఆదివారంనాడు శ్రీ జగజీవన్ రామ్ కొంపల్లి వెళ్ళుతారు.

దేవాదాయ శాఖ మంత్రి సాగి సూర్యనారాయణరాజు రాజీనామా?

హైదరాబాద్ జనవరి 10 (పి. టి. ఐ)

ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు తన మంత్రి పదవికి రాజీనామా సమర్పించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీ సూర్యనారాయణరాజు తన రాజీనామాను నిన్న నాగార్జునసాగరు శిక్షణ శిబిరంలో ముఖ్యమంత్రికి అందజేసినట్లు తెలిసింది

కొలమిక పదవీమాలాల మంత్రి శ్రీ కాట్రు శ్రీరామమూర్తి అనుయాయులు తన పదవికి సమర్పించిన రాజీనామాను ఆమోదించడం పట్ల దర్యాప్తు జరపాలని పీ.సీ.సీ అధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణ ఆదివారం నుండి ఎట్టి సమాధానం రాకపోవడంవల్ల శ్రీ సూర్యనారాయణరాజు తమకు వ్యతిరేకులు అనుకున్నవారు అనేకమంది ఉన్నారనీ, ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసుకున్నా ఇద్దరనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రికి తెలిపారు

జాగ్రత్తపొగడు శిబిరంలో ముఖ్యమంత్రితో మాట్లాడినప్పుడుకూడా శ్రీ రాజు ఈ విషయం కొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ సూర్యనారాయణరాజు కృష్ణా పట్టణం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు పీ. పీ. సీ కార్యాలయానికి నేడిక్కడ శేషు నిర్మించారు అప్పోజారన్నదని ఆయనపై ఎచ్చిన ఆరోపణపై ఆరోపణతో బాధపడుతూన్న ఓటిషనను పీ సీ సీ. అధ్యక్షుడికి అందజేయగా ఆయన దానిని ముఖ్యమంత్రికి పంపించారు

ముఖ్యమంత్రి ఆ విషయంపై శ్రీ సూర్యనారాయణరాజు ఇచ్చిన వివరణ కోరినట్లు తెలియవచ్చింది

దానికి శ్రీ రాజు ఆరోపణలు పెద్దవిగా అరిపించుకోవడానికోసమే ఆరోపణలు చేయబడినట్లు రుజువైతే మంత్రి పదవినుండేగాక అసెంబ్లీనుండికూడా వెంటనే రాజీనామా చేయగలనని విలేకరులతో తీసుకున్నా ఇద్దరనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రికి తెలిపారు

సూర్యనారాయణరాజు కృష్ణా పట్టణం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పీ. పీ. సీ కార్యాలయానికి నేడిక్కడ శేషు నిర్మించారు అప్పోజారన్నదని ఆయనపై ఎచ్చిన ఆరోపణపై ఆరోపణతో బాధపడుతూన్న ఓటిషన్ ఆయన పీ సీ సీ. అధ్యక్షుడికి అందజేయగా ఆయన దానిని ముఖ్యమంత్రికి పంపించారు

ముఖ్యమంత్రి ఆ విషయంపై శ్రీ సూర్యనారాయణరాజు ఇచ్చిన వివరణ కోరినట్లు తెలియవచ్చింది

స్వాతంత్ర్య యోధుల అడ్‌హాక్ కమిటి ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ)

అఖిల భారత స్వాతంత్ర్య యోధుల సమితి అధ్యక్షులు శిలర్ దయాళ్ ఆంధ్ర ప్రదేశ్‌కు ఇరువురిచొప్పున సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుచేశారు

ప్రస్తుతం నెలలో జిల్లాగ్రామాలు స్వాతంత్ర్యయోధుల సమితి అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్‌కు ఈ కమిటినిఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ఏర్పడినదని శ్రీ శర్ దయాళ్ ఒక సందర్భంలో తెలియజేశారు

ఈ అడ్‌హాక్ కమిటి కన్వీనర్‌గా శ్రీ పి. ఎల్. సుందరరావు వ్యవహరిస్తారు.

అజాత సాగాలకు విజ్ఞప్తి హెచ్చరిక

పీలింగ్, జనవరి 10 (పి.టి.ఐ)

పశ్చిమాసియాకు లొంగిపోయి పాంతీయత జీవనం పొగిండబడానికి ఇష్టపడక అజ్ఞాత జీవితాలకు ప్రభుత్వం పునరాలోచించి తిరిగి వస్తుందని జాతీయాండ్ ముఖ్యమంత్రి శ్రీ పీతోలి జాతీయం పేర్కొన్నారు.

గ్రామాలలో నివసించేవారికి ప్రభుత్వం పూర్తిరక్షణ ఇస్తుందని, ఐతే ప్రభావితమవుతున్న జాతీయులు ఎవరైనా సహకరించేపక్షి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని పార్టీ రహస్య ముఖ్యమంత్రి పి న్న కొహిమాలో ఒక పత్రికన తారీ చేశారు

ఇలా విద్రోహులు ప్రజాతంత్ర పాంపోలు జాతికి అవకాశంగల మార్గాలలో ముఖ్యమంత్రి గతజాతరల పేర్కొంటిని. తగు కలుడిట్టాలు తీసారు

పాలస్తీనా విమోచన ఉద్యమ సంస్థకు ఇండియా గుర్తింపు

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ)

పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ (పి. ఎల్. ఓ.)ను భారత ప్రభుత్వం గుర్తించినట్టు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చినది.

ఈ సంస్థ త్వరలోనే న్యూఢిల్లీలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నది

ఇందుకు సంబంధించిన ఒప్పందంపై త్వరలో సంతకాలు జరిగాయి.

ఇంజనీర్ల సభకు నేడు జగజీవనరామ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 10

నగరంలోని ఇంజనీర్ల సంస్థ (ఇనస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్) వార్షిక సర్వసభ్య సమావేశాన్ని కేంద్ర వ్యవసాయ నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ నెల 11 వ తేదీ జరగుగల 10 గంటల 30 నిముషములకు ప్రారంభిస్తారు. కిరణ్ బాదులోని ఈ సంస్థ భవనంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ కార్యకర్తలు డాక్టరు పి కృష్ణారావు ప్రధానోపన్యాసం ఇస్తారు.

పోలీస్ శకటం ప్రమాదంలో ముగ్గురిమృతి 19 మందికి గాయాలు

వారణాసి, జనవరి 10 (పి.టి.ఐ)

రాష్ట్రసాయుధ పోలీసు దళానికి చెందిన ఒక మోటారు శకటం నిన్న రాత్రి అదుపులో లేకపోవడంవల్ల పలువురు తీవ్రగాయాలపాలయ్యారు. 19 మంది గాయపడినట్లు తెలుస్తున్నది. ఈ శకటం రేణిగుంట డిప్యూటీ ఐజీకి చెందినదని శ్రీ వాత్సవ పత్రికా ప్రకటన తెలిపారు

ఆలహాబాద్‌నుండి ఓ బస్సు వెళుతున్న ఒక మోటారు శకటం 22 మంది ఎక్కి వున్నారు ఒక బస్సు ప్రమాదస్థలిలోనే తగిలిపోయాడు మిగిలిన వారు తీవ్రగాయాలు పడినట్లు తెలుస్తున్నది. వారిని రామ్‌నగర్ ఆస్పత్రికి చేర్చారు మరికొందరు కుటుంబాలకు నష్టపరిహారం కింద రూపాయల చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు శ్రీ వాత్సవ తెలిపారు

ఎన్. ఎస్. గుప్త కాలధర్మం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 10

రాష్ట్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎన్ ఎస్ గుప్త విశ్వరాత్రి మరణించారు ఆయన వయస్సు 68 సంవత్సరాలు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు సంతానం కుమార్తెలు ఉన్నారు.

నేడిమధ్యాహ్నం పురాలపూలి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యలు జరిగినవి

స్వతంత్రపోరాటంలో ఉత్తరయువజనుల్లో శాంతి, సత్యాగ్రహం, పారిశ్రామిక కార్మిక కమిటీ కార్యకర్తలతో విద్యా పంపకలను ఉద్యోగాలను పేదలకు సంబంధించిన విశ్వాసాలతో సత్యాన్వేషణలను ఆయన మృతి పట్ల సంతాప సూచకంగా నేడు మూసివేస్తారు

ఎన్నికల పర్యవేక్షణకు అఖిలపక్ష కమిషన్

పి. సుందరయ్య సూచన

కడప, జనవరి 10 (పి.టి.ఐ)

దేశంలో ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణకు అఖిలపక్ష కమిషన్‌ను ఏర్పాటు చేయవలసి సమ్మేళనం సారి ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞప్తి చేశారు అన్నారు

లోక్‌సభకు అకస్మికంగా ఎన్నికలు జరుగవచ్చునని ఇటీవలి సూచనలు వస్తున్నాయి ఆయన ప్రజలందరినీ దేశంలో ఎన్నికలు న్యాయంగా జరగడానికి నీతిగా అఖిలపక్ష కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రజాస్వామ్య అమలుకు పాటిలపి కోరాలని అన్నారు.

నిన్నటిలో ఏక రాజకీయపార్టీ ప్రధానికి బదులుగా బహు నియోజకవర్గ విధానాన్ని ప్రవేశపెట్టాలని వివిధ పార్టీలకు పార్టీల మీద ప్రజలకు ఆయా పార్టీల పతనిధులు సంఖ్యను నిర్ణయించాలని ఆయన అన్నారు

రిజర్వు బ్యాంకు అధికారుల ఆందోళన

మూకుమ్మడి సెలవుపెట్టి పని స్థంభన

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ)

రిజర్వుబ్యాంకు అధికారులు తమ కోర్కెల సాధనకై మూకుమ్మడిగా నేడు జాతీయ సెలవు పెట్టినందునదేశపు వివిధ ప్రాంతాలలోగల రిజర్వుబ్యాంకు కార్యాలయాలలో పనిస్థంభించిపోయింది

బొంబాయిలో రిజర్వుబ్యాంకు అధికారులు అధికారుల జాతీయ సెలవు పెట్టినందున క్రియాశూన్యగా పనిపూర్తిగా స్థంభించిపోయిందని బ్యాంకు వర్గాలవారు తెలిపారు

కలకత్తా, న్యూఢిల్లీ, చండీగఢ్, జైపూర్, పాట్నా, హైదరాబాద్, తదితర స్థలాలలోగల రిజర్వు బ్యాంకు శాఖలలో కూడా అధికారులు జాతీయ సెలవు పెట్టినందున బ్యాంకు కార్యకలాపాలు స్థంభించిపోయినట్లు వార్తలు అందాయి.

దిల్లీలో రిజర్వు బ్యాంకు మూడవ ఉద్యోగులు అధికారులు సంఘాలకు తమ సమస్యలను పరిష్కరించడానికి విలువైన సమయంలో పనిచేయలేకపోయారు

వేతనాల వ్యవస్థలోని లోపాలను సవరించడంలో రిజర్వుబ్యాంకు యాజమాన్యం జాప్యం చేస్తున్నదని సీనియర్ మేనేజర్ బ్యాంకులోని వివిధశాఖల ఎగుమతులతోపాటు 96 శాతం అధికారులకు సంబంధించిన ఉద్యోగుల వేతనాలు సవరించడం జరుగుతున్నదని తీసుకున్నాయి

హైదరాబాద్ మీదుగా నేడు రాష్ట్రపతి మద్రాస్ ప్రయాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 10

రాష్ట్రపతి వి. వి. గిరి అధ్యక్షతన జరగనున్న కీలకమైన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి ఈ నెల 10వ తేదీ ఉదయం 10.45 నిముషాలకు హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు ఆ తరువాత ఆయన ప్రత్యేక విమానంలో 11.45 నిముషాలకు మద్రాసు వెళ్ళుతారు. మద్రాసులో కీలకమైన సమావేశం ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిముషాలకు ప్రారంభమవుతుంది. ఆ తరువాత ఆయన తిరుగు ప్రయాణం అవుతారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఆయన తిరిగి హైదరాబాద్ వస్తారు. ఆ తరువాత ఆయన ప్రత్యేక విమానంలో 7.45 నిముషాలకు న్యూఢిల్లీ వెళ్ళుతారు. ఆ రోజు రాత్రి 8 గంటలకు ఆయన న్యూఢిల్లీ చేరుకుంటారు.

మిశ్రాకు చికిత్సలో జాప్యంపట్లవిచారణకు కమిటీ ఏర్పాటు

కేంద్రనాయకులతో చర్చల అనంతరం గవర్నర్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10 (పి. టి. ఐ)

సమస్తిపూర్ బాంబు పేలుడు సంఘటనలో గాయపడిన శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా ఇంకా ఇతరులకు సరైన చికిత్స అందుబాటులో కల్పించకుండా అలక్ష్యం చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు జరుపడానికి బీహార్ ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించినది

నేడిక్కడి కేంద్ర నాయకులతో చర్చలుజరిపిన పిమ్మటనే ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ విచారణ సంఘ నియామకాన్ని ప్రకటించారు.

సైనిక హైదరాబాద్ డైరెక్టరు జనరల్ ఎయిర్‌మార్షల్ అడిత్‌వార్ అతిథి బారం వైద్యశాస్త్ర సంస్థ డైరెక్టరు శ్రీ వి. రామలింగస్వామి డాక్టర్ వి పి గోయల్, డాక్టర్ ఎస్. పి. దూ విచారణ సంగ సభ్యులు.

ఆకస్మిక ఎన్నికలు మే నెలలో సంభవమని దీక్షిత్ అనలేదట

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 10

నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ లోకసభకు ఆకస్మిక ఎన్నికలు ఏర్పడు అవకాశాలపై వివరించారని శ్రీ వి వి రాజు నేడు పత్రికలకు తెలిపారు

పత్రికలలో ఈ విషయాన్ని గురించి వచ్చిన వార్తలను స్పష్టీకరణకోసమే ప్రధాన్యం సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌వాదులు ఎన్నికల గురించి ఆలోచించకుండా పార్టీ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరపడానికి పూనుకోవలసిందిగా తెలియజేశారని శ్రీ దీక్షిత్ అన్నారని శ్రీ రాజు తెలిపారు

ఎన్నికల గురించి మాట్లాడుతూ ఎన్నికలు ఏ నెలలో జరిపాయనే విషయాన్ని గురించి కాంగ్రెస్‌వాదులు పట్టించుకోవడంలేదని శ్రీ దీక్షిత్ అన్నారని తప్పనిసరిగా జరిపితీరవలసిన పరిస్థితులు ఏర్పడినట్లయితే మాత్రమే ఎన్నికలు జరుపుతామని అన్నారని శ్రీ రాజు తెలిపారు

ఎన్నికల విషయంలో ఈ విధంగా ఎన్నికలు జరుపుతామని ఎవరూ ఆలోచించకూడదని శ్రీ దీక్షిత్ అన్నారని శ్రీ రాజు తెప్పారు.

శ్రీ దీక్షిత్ ఏమన్నారనేవిషయంపై తిరిగి మాట్లాడుతూ ఎన్నికలు ఏ నెలలో జరిపాయనే విషయాన్ని గురించి కాంగ్రెస్‌వాదులు పట్టించుకోవడంలేదని శ్రీ దీక్షిత్ అన్నారని తప్పనిసరిగా జరిపితీరవలసిన పరిస్థితులు ఏర్పడినట్లయితే మాత్రమే ఎన్నికలు జరుపుతామని అన్నారని శ్రీ రాజు తెప్పారు

జయప్రకాశ్ కారుకు తప్పిపోయిన ప్రమాదం

పాట్నా జనవరి 10 (పి. టి. ఐ)

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ కారు పాట్నాలో ఒక కిలోమీటర్ ఆర్థోదయ ఆశ్రమానికి వెళ్ళుతుండగా ఎదురుగా వస్తున్న పోలీసు కారుతో ఢీకొనబోయి తప్పిపోయినట్లు తెలుస్తున్నది. డ్రైవరు సంపటే తక్కువ చేశాడు.

ఎవ్వరికీ గాయాలు తగలలేదు శ్రీ జయ ప్రకాశ్ ఆదివారం ఆర్థోదయ ఆశ్రమం చేరుకున్నారు. అక్కడి రాష్ట్ర సర్వోదయ కార్యకర్తల ప్రేరణ పదమ్ము అమరుకుంది

పంచాంగం

శనివారం - జనవరి 11

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర మార్గశిర కృష్ణ చతుర్థశి మధ్యాహ్నం గం. 2-2 నిం॥ వరకు తదుపరి అమావాస్య. మూల ఉదయం గం. 10-49 నిం॥ల వరకు. తర్వాత పూర్వాషాఢ వర్జ్యం ఉదయం గం. 9-05 నిం॥ల నుండి గం. 10-49 నిం॥ల వరకు మంద రాత్రి గం. 9-19 నిం॥ల నుండి గం. 11-04 నిం॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభముకాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు తూములు కొనుగోలు చేయుటకూ.. బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:- నెండి బంగారములు సాకులు. క్షేర్ల ధర తగ్గును మూనెలలు, మూనెగింజలు, పత్తి, జనవరి యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, జనవరి 11

ఏకమేడల ప్రణాళిక

1975-76 సాంవత్సరిక ప్రణాళికకు కేటాయింపులను నడుస్తున్న సంవత్సరంకంటే ఎక్కువ చేయడం అసాధ్యమని కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంకొకసారి తెలియచేసినదట:- 750 కోట్ల రూపాయలకంటె ఒక్కపైసా కూడా ఎక్కువ ఆశించడానికి వీలులేదట:- వనరులకు అసలే ఇరకాటంగా ఉన్నది కనుక రాష్ట్రాలకు అదనపు సహాయం లభించబోదని ప్లానింగ్ కమిషన్ కొత్త డెప్యూటి చైర్మన్ శ్రీ పి ఎన్. హక్సర్ గారు మొన్న ఢిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రికి స్పష్టం చేసారట:- వివిధరాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో చర్చలు కొనసాగుతున్నాయి:- అవి ముగిసిన పిమ్మట అంతిమ నిర్ణయాలు తెలుస్తాయట:- ప్రణాళికాసంఘం అంటూ ఒకటి ఉన్నది కనుక, తన ఉనికినిసమర్థించుకోవడానికి ఇలా అనంతంగా చర్చలు సాగిస్తూ ఉంటుంది:- వాటి గురించిన సారాంశాలుపత్రికలు యదావిధిగా ప్రచురిస్తూ ఉంటాయి:- ప్రణాళికపట్ల ప్రజలకు విశ్వాసం హరించి చిరకాలం అయినది:- కేటాయింపుల వివరాలు మాత్రం వందలవేల కోట్లరూపాయలలెక్కలో ప్రచురితమౌతూఉంటాయి:- అవన్నీ కేవలం ఊహా జగత్తుకు సంబంధించినవి:- ప్రజలకుఅరచేతిలో వైకుంఠం చూపించడం పాలకులకు ఒక విలాసం:- గుమ్మరించే అంకెలకు అర్థం పర్థం లేదని ప్రజలు ఏనాడో గ్రహించారు.

అంచేత 1975-76 సంవత్సరానికి పెట్టుబడి పెంచే అవకాశం లేదని చెప్పడం కేవలంలాంఛనం:- అదనపు మొత్తంఅక్కరలేదు:- కనీసం నడుస్తున్న సంవత్సరానికి కేటాయించినంతైనా కేంద్రం పెట్టుబడి పెట్టగలుగుతుందా? రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి నూటిగా ఒకమాట చెప్పాలి:- "అయ్యా అదనపు పెట్టుబడి సంగతి దేముడెరుగు ప్రస్తుతం కేటాయించిన మొత్తాలనైనా మీరు విడుదల చేసి బాగ్దాదాల్ని నెరవేర్చుకోండి:-" కేంద్రం రంగు అప్పుడుబయటపడుతుంది:- అదనపు పైసలు అటుంచి లోగడ అనునున్న పైసా ఇచ్చే శక్తి కూడా కేంద్రానికిలేదు:- వచ్చే ఏప్రిలరిలో బడ్జెట్ లోటు అనావందల కోట్ల రూపాయలదాకా పెరుగవచ్చును:- దాన్ని ఎలా భర్తీ చేయాలో తెలియక ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంద్వారా ఇప్పటి నుండి బెంగపెట్టుకున్నారు:- ప్రజలమీద అదనపు పన్నులు వేయడం ఒక్కటే మార్గం:- ఇలాంటి పరిస్థితులలో ప్రణాళిక పేకమేడలు కట్టడం కేవలం కాలక్షేపంకాక మరేమిటి:- ఐదవ ప్రణాళిక ఏనాడో చతికిలపడినది:- ద్వారకాప్రసాద్ ధార్ గారి హయాములో ప్రణాళిక అనేది నగుబాటుపాలైనది:- ప్రణాళికాశాఖను ప్రధానమంత్రి తీసుకొని ప్రణాళికా సంఘం డెప్యూటి చైర్మన్‌గా శ్రీహక్సర్ గారిని నియమించారు:- అనగా ఇంతకాలానికి ప్రణాళికను మంత్రిమండలిపర్యవేక్షణనుండి తప్పించారు:- హక్సర్ గారు మంత్రి మండలికాక ప్రధానికే బాధ్యులు:- ఇంత పెద్ద పాలసీ మార్పువచ్చినా ప్రజలు ఆసక్తి చూపలేదు:- ప్రణాళిక అనేదే కుందేటి కొమ్మువలె తయారైనాక పాలసీ మార్పులకు ప్రత్యేక ప్రాముఖ్యమేదీ ఉండదు:- హక్సర్ గారు మేధావి దసాధారణులని, గజకర్ణ గోకర్ణ టక్కుటమారాది విద్యలన్ని తెలుసునని బారీ ప్రచారం జరుగుతున్నది:- ఆయనకు పూర్వం ఆ పదవి నిర్వహించిన వారందరినీ అదే విధంగాఅభివర్ణించారు.- ఇంతకూ హక్సర్ గారు మేధావికాకపోవచ్చును కాని ఐంద్రజాలికుడు కాడు కదా!

ప్రణాళికలవైఫల్యానికిబీజాలు వాటినిర్వహణా పద్ధతిలోనే ఉన్నాయి:- మన జాతీయ పరిస్థితులకు జీవనవిధానానికి ప్రజల సంస్కృతికేపూర్తిగా చుక్కెదురైన పాశ్చాత్య సిద్ధాంతాలను అరువు తెచ్చుకోవడంవల్లనే వ్యవహారం బెడిసి కొట్టినది:- వందల వేల కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి నిర్వహించిన ప్రణాళికలు ధనిక వర్గాలకు మాత్రమే కల్పవృక్షాలుగా పరిణమించాయి:- పేదల్ని మరింత దరిద్రులను చేశాయి:- ఐనాసరే ప్లానింగ్ విధానాన్ని మూల వేళ్ళనుండి మార్చడానికి కేంద్రం అంగీకరించడంలేదు:- దేశ జనాభాలో 40శాతంప్రజలు ఒక్కపూట తిండికి కూడా లేకండా అలమటిస్తున్న దరిద్రనారాయణ దేశంలో ఆర్థికాభివృద్ధి అంటే అర్థం ఓం ప్రథమం ప్రజలందరికీ సరిపడే ఆహారాన్ని ఉత్పత్తి చేయడం:- వ్యవసాయ రంగాన్ని సవతితల్లి ప్రేమతోచూస్తూ మన ప్రణాళికాకర్తలు భారీ పరిశ్రమలమీద దృష్టి కేంద్రీకరించినంత కాలం ప్రణాళికలు ఆర్థిక ప్రగతికాక ఆర్థిక దుర్గతికి తోడ్పడతాయి.

"ఆళ్ళపాడు కొట్లాటలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

ఖమ్మం జిల్లాలోని ఆళ్లపాడులో 25 మంది కిమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీఅల్లిక కిబ్బయ్య అనే కాంగ్రెస్ సభ్యునిపై మరో ఇద్దరిపై గత నెల 26న దాడి జరిపి కొట్టిన ఫలితంగా శ్రీకిబ్బయ్య తీవ్రంగా గాయపడి గత బుధవారంనాడు ఖమ్మం ఆస్పత్రిలో మరణించారు.

శ్రీ అల్లిక కిబ్బయ్య తనకులస్థుల్ని కమ్యూనిస్టుపార్టీలో చేరకుండా నివారిస్తున్నాడనే ద్వేషంతో కమ్యూనిస్టు సభ్యులు అతనిపై దాడి జరిపినట్లు తెలుస్తున్నది

దాడి జరిగిన తర్వాత కొద్ది పేపట్లోనే పోలీసులు ఆసలాసికి వచ్చి ఆ 25మందినీ అరస్టు చేశారు.

కంటోన్మెంట్‌లో నేడు క్రీడాకారుల సమావేశం

సికిందరాబాద్, జనవరి 10

కంటోన్మెంట్ ప్రాంతంలో ఆటల మైదానాల ఏర్పాటు, క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడారంగం అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై చర్చించడానికి 11వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు మడ్‌ఫోర్డ్‌లో సమావేశం జరుగుతుంది. టూరిజం శాఖా మంత్రి డాక్టర్ దేవానంద్‌రావు ఈ సమావేశంలో పాల్గొంటారని ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని క్రికెటామనులను క్రీడాకారులకు కంటోన్మెంటు సభ్యుడు శ్రీ జి. ఎం. అంజయ్య విజ్ఞప్తి చేసారు

సికిందరాబాద్‌లో నేత్ర చికిత్సాశిబిరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

సికిందరాబాద్‌లో ఈ నెల ఆరవ వారంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు. సికిందరాబాద్ ప్రాంతంలోని అర్హులైన బీదవారికి ఉచితంగా కంట్లకళ్ళాన్ని ఇస్తారు. ఈ శిబిరాన్ని పటాంచెరువు ప్రాంతానికు సికిందరాబాద్ లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసున్నది. ఈ ప్రాంతంలో సికిందరాబాద్ డివిజన్ 6, 11 వార్డులు ఉనగా బన్సిలాల్‌పేట, బోయిగూడా, శంకర్‌పూర్ పద్మారావునగర్, చిలకలగూడా సీతాఫల్‌మండి, న్యూఆలోక్‌నగర్, పార్సిగుట్ట వస్తాయి.

ఐదుగురు తెలుగు రచయితలకు సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నేడు ఐదుగురు ప్రముఖ తెలుగు రచయితలు ఒక సంస్కృతవిద్వాంసునిసన్మానించింది.

అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బి. గోపాలరెడ్డి నేడు సారస్వత పరిషత్ ఆవరణలో జరిగిన అకాడమీ వార్షిక సభలో ఈ దిగువ వారికి బహుమతి ప్రదానం చేశారు: కీ॥శే॥ నార్ల చిరంజీవి (నాటకం) ఇందగంటి హనుమచ్ఛాస్త్రి (సాహిత్య విమర్శ) డాక్టర్ అరిపిరాల విశ్వం (కవిత్వం) ఇల్లెందలసరస్వతీదేవి (ఉత్తమ రచయిత్రి) పి. కె. డోంగేశాస్త్రి (సంస్కృత విద్వాంసుడు).

అకాడమీ విశిష్ట సభ్యత్వాన్ని శ్రీవెంపరాల సూర్యనారాయణ శాస్త్రికి ఇచ్చారు ఆయనను సన్మానించారు

డాక్టర్ బోయి భీమన్న కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ పి. వి. నరసింహారావు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా విజేకవర్ధని మైదానంలో జరిగిన స్వాగత సభలో ప్రసంగిస్తున్న దృశ్యం, శ్రీ డి. జి. బిందూ, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు పభృతులు ముందువరుసలో వున్నారు.

పరిశోధనలు సాగించాలని ఆయుర్వేద పండితులకు ఆరోగ్యమంత్రి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 10 (పి.టి.ఐ)

ఆయుర్వేదంలో గల పరిశోధనలన్నిపూర్వం ఈపద్ధతికగల ఔన్నత్యాన్నితిరిగి సాధించాలని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. రాజమలు ఆయుర్వేద వైద్యులకు పండితులకు విజ్ఞప్తి చేసారు

శ్రీ రాజమలు నేడు ఇక్కడ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ పై విధంగా విజ్ఞప్తి చేసారు. రోగాలను నిర్మూలించగల మంచి ఔషధాలను పామాన్యునికి అందుబాటులో ఉండేంత చౌకగా తయారు చేయాలని ఈ సందర్భంలో ఇక్కడ సమావేశమైన వైద్యులను ఆయన కోరారు.

ఆయుర్వేదం అల్లోపతితోసహా ఏ వైద్య విధానంలోనూ ఇంతవరకు చికిత్స లేని పెక్కు వ్యాధులున్నాయని శ్రీరాజమలు చెబుతూ ఇటువంటి వ్యాధులకు చికిత్స కనుగొనడానికి గట్టి పరిశోధన చేయాలని ఆయుర్వేద పండితులకు విజ్ఞప్తి చేసారు.

ప్రతివాద భయంకర శతగోపాలార్య తన అధ్యక్షోపన్యాసంలో ఆయుర్వేద వైద్యవిధానం అభివృద్ధికిగల అవకాశాలను వివరించారు.

ప్రాచీనమైన ఈవైద్యవిధానాన్ని ప్రభుత్వం గుర్తించినదికాని తగినన్ని నిధులు మాత్రం ఇవ్వలేదని ఆయన అన్నారు.

ఆయుర్వేద వైద్యకళాశాలలో ప్రవేశ నియమాలు, పాఠ్యాంశాలు, తదితర విషయాల్లో మార్పులు చేయాలని శ్రీ శతగోపాచార్య సూచించారు.

పాఠశాలల్లో ప్రతిశాఖా కేంద్రంలో సుశిక్షితులయిన వైద్యులతో 20 పడకల ఆస్పత్రులను నెలకొల్పడానికి ఆంధ్రా యుర్వేదపరిషత్ ఒక పథకాన్నిరూపొందించిందని అయన ఈ సందర్భంలోచెప్పారు.

పెద్దపల్లిలో లారీ ఢీకొని విద్యార్థిమృతి

పెద్దపల్లి, జనవరి 10

పెద్దపల్లిలో ఈనెల 8వ తేదీన పి. గంగారామ్ అనే ఐ.టి.ఐ విద్యార్థిని లారీ ఢీకొనగా అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి అనే మరోవిద్యార్థిని ఆస్పత్రిలో చేర్చారు

లారీడ్రైవరును అరెస్టుచేశారు. పెద్దపల్లి సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ జాఫర్‌ఖాన్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది

దివి తాలూకాలో ఒకరి హత్య

మచిలిపట్టణం జనవరి 10 (పి.టి.ఐ)

దివితాలూకా చిర్రూరు గ్రామానికి కొలుసుబ్బారావు (85)ను గత సోమవారం ఇక్కడికి సమీపంలోని మేకావారిపాలెం వద్ద చంపారు. అయనతల నరికి దేహాన్ని సమీపంలో పారివేశారు మంగళవారం నాడు పోలీసులకు తల మొండెం దొరికింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మంలో దాశరథికి సన్మానం

ఖమ్మం, జనవరి 10 (పి.టి.ఐ)

శ్రీయుతులు కె॥బాద గోపాలరెడ్డి విఖ్యాతకవి దాశరథి కృష్ణమాచార్యకు ఖమ్మం అర్బనుకాలేజి కమిటీ కళాశాలలో జరిపిన కవిసమ్మేళనంలో సన్మానించింది ప్రిన్సిపాల్ కె॥ వై॥ ఎల్ నరసింహారావు ఆంధ్ర కార్యక్రమాన్ని అధ్యక్షత వహించారు బాబ్‌కొన్న [illegible] వీరికి జరిగిన సన్మానానికి [illegible] బాసరావు అధ్యక్షత వహించారు

ఈ మధ్యకాలంలో ఇంతమంది పండితులకు సత్కారం అనునది అరుదుగా కనబడుతుంది.

రాతిబండ మీద పడగా నలుగురుపిల్లల మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

చిత్తూరు జిల్లాలోని వినాయకపురంవద్ద సుబ్రహ్మణ్యస్వామి కొండ సమీపంలో నిన్న ఎర్రమట్టి తవ్వి తెచ్చుకోవాలని వెళ్ళిన నలుగురు పిల్లలు ఒకరాతి బండ కిందిభాగాన ఉన్న ఎర్రమట్టిని త్రవ్వుతుండగా ఆరాతిబండ జారిపైకి ఒరిగి పడి అక్కడికక్కడే మరణించారు.

మరణించినవారిలో ఒక బాలికకూడా ఉన్నది మరో ఇద్దరు పిల్లలు కూడా వెయ్యిరూపాయలకు అవసరం అని వారు భావిస్తున్నారు

[illegible] ఎక్కువగా ఉండే భూములు [illegible] పండించడానికి చాలా అనువుగా ఉంటాయి.

క్షారమయమైన భూములు సద్వినియోగం చేయడానికి చర్యలు

న్యూఢిల్లి, జనవరి 10

మన దేశంలో 70 లక్షల హెక్టార్ల విస్తీర్ణంగల పాంతంలో చవుడు భూములు ఉన్నాయి. క్షారం లేక ఉప్పు శాతం ఎక్కువగా ఉన్న ఈ భూములలో అసలుపంటలు పండకపోవడం, ఒకవేళ పండినా దిగుబడి చాలా తక్కువగా ఉండడం జరుగుతున్నది. ఇలాంటి భూములను వ్యవసాయయోగ్యం చెయ్యడానికి సంబంధించిన పరిశోధన జరిపేందుకు 1969లో కర్నూలులో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి ఏర్పాటయింది ఈ సంస్థ ఎన్నో పయోగాలను నిర్వహించిన మీదట చవుడు నేలలను మెరుగుపరచడానికి కొన్ని మెళకువలను రూపొందించగలిగింది. క్షారం ఎక్కువగా ఉండే భూములలో అవసరాన్నిబట్టి ఎకరానికి రెండునుంచి ఆరు టన్నులవరకు జిప్సం వేసి ఆ భూములు వ్యవసాయయోగ్యం అవుతాయని ఈ సంస్థలోని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు క్షారం ఎక్కువగా ఉండే భూములలో సత్రిజనిజింకు (తుతువాగం) చాలా తక్కువగా ఉంటాయని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. కాబట్టి ఇలాంటి భూములలో మామూలు భూములలోకన్నా 15 నుంచి 20 శాతందాకా ఎక్కువ సత్రిజనిని ఉన్నది మరో ఇద్దరు పిల్లలు కూడా వెయ్యిరూపాయలకు అవసరం అని వారు భావిస్తున్నారు

ఈ భూములకు సరిపోయే పంగడాలను రూపొందిస్తున్నారు. ఈ భూములను వ్యవసాయయోగ్యం చెయ్యడానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగా ఉపయోగించుకొంటే ఆహారధాన్యాల రంగంలో అధికోత్పత్తి సాధించగలమని ఈ సంస్థ విశ్వాసం.

పాక్ భూకంప బాధితులకు భారత సహాయం

న్యూఢిల్లి, జనవరి 10

పాకిస్తాన్ ఉత్తర పాంతంలో భూకంపమూలంగా కష్టనష్టాలకు గురయిన ప్రజలకు ఔషధాలు, కంబళ రూపేణా రూ 2 లక్షల 50వేల విలువ మేరకు భారత ప్రభుత్వం సహాయం అందచేయగలదని భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ తెలియచేసింది ఇంతకుముందే భారత రెడ్ క్రాస్ సంస్థ పాకిస్తాన్‌లో భూకంప బాధితుల సహాయార్థం 2 000 లక్షలకన్నా పంపించింది. పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి సమాధానం అందిన తర్వాత భారత రెడ్ క్రాస్ సంస్థద్వారా ఈ అదనపు సహాయం అందచేయడానికి ఏర్పాట్లుచేస్తారు

ఫ్యాక్టరీలు దుకాణాలకు సెలవుల జాబితా

హైదరాబాదు జనవరి 10

జనవరి 26 ఆగస్టు 15, అక్టోబర్ 2వ తేదీ జాతీయ పండుగలతోబాటు దిగువ పేర్కొన్న పండుగదినాలకు కూడా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, మెదక్ జిల్లాలలో ఫ్యాక్టరీలలోనూ, వ్యాపారసంస్థలలోనూ పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు వేతనంతోసహా సెలవు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది సంక్రాంతి (జనవరి 14) హోలి (మార్చి 7) విజయదశమి (అక్టోబర్ 15) ఈదుల్‌ఫితర్ రంజాన్ (అక్టోబర్ 7), దీపావళి (నవంబర్ 3)

విజయవాడ నుండి "వాణి" ప్రచురణ

విజయవాడ, జనవరి 10 (పి.టి.ఐ)

'ఆకాశవాణి' కార్యక్రమాలను వివరించే తెలుగు పక్షపత్రిక "వాణి"ని ఇకనుండి ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రచురిస్తుంది ఇంతవరకూ ఈ పత్రికను మద్రాస్ నుండి ప్రచురిస్తున్నారు

ఆకాశవాణి విజయవాడ కేంద్రం డైరెక్టర్ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు ఈ పత్రికకు ఎడిటర్.

ఈ నెల 21వ తేదీన విజయవాడలో ఈ పత్రిక ఆవిష్కరణ ఉత్సవం జరుగుతుంది

నగరంలో నేడు తపాలా బిళ్ళల ప్రదర్శనకు ప్రారంభోత్సవం

హైదరాబాద్ జనవరి 10

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్‌దాస్ ఈనెల 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు నగరంలోని జూబిలీహాలులో తపాలాబిళ్ళల ప్రదర్శన (ఎక్స్‌పో-75 కు పారంభోత్సవం జరుపుతారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఐ. చిన్నపరెడ్డి ఈనెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు బహుమతి ప్రదానం చేసారు.

వివాహం

ఆంధ్రజ్యోతి సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు దంపతులు తమ కుమారుడు డాక్టర్ దుర్గాదాస్‌కు మాజీ రాయబారి శ్రీ ఎన్. వి రావు దంపతుల కుమార్తె డాక్టర్ అన్నపూర్ణతో నేడిక్కడ గాంధీ భవన్‌లోని పకాశం హాలులో వివాహ మహోత్సవం జరిపించారు

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరామాదనేని పోతిబనారాయణ, హైకోర్టున్యాయమూర్తులు పార్లమెంటు సభ్యులు అధికారులు, అనధికారులు పాల్గొని ఈ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

కూకట్‌పల్లిలో ధర్మశాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 10

రాజేంద్రనగర్ సమితిలోని కూకట్‌పల్లి గ్రామంలో శ్రీరామచంద్ర దేవాలయం దగ్గర నిర్మించిన ధర్మశాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు.

సభకు దేవాదాయశాఖ మంత్రి శ్రీ పాగిడి లక్ష్మీనారాయణరాజా అధ్యక్షత వహించారు

దేవస్థాన కమిటి అధ్యక్షుడు శ్రీ రామారావు తొలుత ముఖ్యమంత్రి పభృతులకు స్వాగతం చెప్పారు

ముఖ్యమంత్రి సభలో పసంగిస్తూ, ధర్మశాల నిర్మాణానికి విరాళాలు వసూలు చేయడంలో తగిన శ్రద్ధ చూపినందుకు గ్రామ యువజనులను అభినందించారు.

ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకుడు శ్రీ గోరాశాస్త్రిగారు ఈ సభలో ప్రసంగించారు

ఉచిత వైద్య చికిత్సా కేంద్రాన్ని పాఠశాలను స్థాపించాలని ఆయన దేవస్థానం కమిటికి సూచించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పురుషోత్తం నాయుడు, మాజీ కమిషనర్ శ్రీ కె॥ వాసుదేవరావు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ లోకేశ్వర్, శాసనసభ్యుడు శ్రీ ఎన్. నారాయణ సభలో ప్రసంగించారు

శ్రీ నర్సింహులు వందన సమర్పణ చేశారు.

అంకాపూర్ సమష్టి వ్యవసాయ క్షేత్రసంస్థకు 3 లక్షలు మంజూరు

ఆదిలాబాద్, జనవరి 10

అంకాపూర్ గిరిజన సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రసంస్థకు ప్రభుత్వం 3 లక్షల 31 వేల రూపాయలను మంజూరు చేసింది.

ఈ మొత్తాన్ని క్షేత్రఅభివృద్ధికి ఖర్చు పెడుతున్నారు

ప్రభుత్వం ఈ క్షేత్రానికు 950 ఎకరాల భూమిని ఇచ్చింది దీంలో 95 ఎకరాల పరిధిలో జీడి పంటను సాగు చేశారు.

వచ్చే జీడిపంటకాలంలో మొత్తం విస్తీర్ణాన్ని సాగులోకి తేవాలని అనుకొంటున్నారు.

హిందీ భాషద్వారా భారతీయతత్వదర్శనం

1వ పేజీ తరువాయి

హిందీ కేవలం అంతర్జాతీయ భాష మాత్రమే కాదని పపంచపు నాలుగు పధాన భాషలలో ఒకటని పేర్కొన్నారు

హిందీ భాషద్వారానే బయటి పపంచం భారతీయ సంస్కృతిని ఆధ్యాత్మికవాదాన్ని గ్రహించగలదని ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో హిందీబోధన జరుగుతుండటానికి కారణం ఇదేనని శ్రీరామ్‌గులామ్ అన్నారు ఈ సదస్సు బారి ఆత్మకమైన సంపదన అని మారిషస్‌లో కూడా అధికసంఖ్యాకులు మాట్లాడేది అరం దేసుకొనేది హిందీయే నని మారిషస్‌కు భారతదేశానికిగల పధాన సంబంధం హిందీయేనని ఆయనఅన్నారు

పధాని శ్రీమతి ఇందిరాగాంధి మారిషస్ పధాని రామ్‌గులామ్ హిందీలోనే పసంగించారు వివిధ రంగాలలో భారతదేశం సాధిస్తున్న పగతి మారిషస్ ప్రజలకు గర్వకారణమని మారిషస్ ప్రధాని తెలిపారు. అంతర్జాతీయ అవగాహనను పెంపొందించడానికి హిందీని ప్రధాన సాధనంగా చేయడానికి పండితులు రచయితలు కృషి చేయాలని అయన కోరారు.

నాగపూర్‌లో నిర్మితమవుతున్న రెండు గంటలు ఆలస్యంగా పధాని శ్రీమతి ఇందిరాగాంధి మారిషస్ పధాని రామ్‌గులామ్‌ను పెంటలీసుకొనివెళ్ళారు ఢిల్లీలో దట్టమైన పొగ మంచు వ్యాపించి ఉండడం వల్ల వారి విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది ఈ విమానంలో రామ్‌గులామ్ సతీమణి కేంద్ర మంత్రులు కమలాపతి త్రిపాఠి డాక్టర్ కరణ్‌సింగ్ రాజ్ బహదుర్ విద్యాధరబాబు కూడా వెళ్ళారు

పధాని పభృతులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. పి నాయక్ పపంచ హిందీ సదస్సు కార్యదర్శి అనంత్‌గోపాల్ షెవడే స్వాగతం చెప్పారు ఈ సదస్సు ఆహ్వాన సంఘం అధ్యక్షులు ముఖ్యమంత్రి అయిన వి. పి నాయక్ తమ పసంగంలో దేశభాషలన్నీ దేవనాగరి లిపిని స్వీకరించాలని సూచించారు

పధాని సహాయకనిధికి మారిషస్ విరాళం

న్యూఢిల్లి, జనవరి 10

పధాని సహాయకనిధికి మారిషస్ పధాని శ్రీరామ్‌గులామ్ 2 లక్షల ఐదు వేల రూపాయల నిధిని విరాళంగా ఇచ్చారు ఈమేరకు ఒక చెక్కును నేడు ఆయన శ్రీమతి గాంధీకి అంద చేశారు.

గుజరాత్‌లో అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలు

అహమ్మదాబాద్, జనవరి 10 (పి.టి.ఐ)

ఇటీవల గుజరాత్‌లో నిర్వహించిన అస్పృశ్యతా నివారణ వారోత్సవాల సందర్భంగా హరిజనులపై కులాలువారీగా సమానంగా 10 వేల దేవాలయాలలో దేవదర్శనం దొరుకుతున్నారనీ 21 వేల బావులనుండి నీటిసరఫరా పథకాల నుండి మంచివిధి సౌకర్యం పొందారనీ గుజరాత్ గవర్నరు శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న ఆకాశవాణి పసంగంలో తెలియజేశారు

21 వేల హోటళ్ళు, పింకిమరలు క్షౌరశాలలో కూడా హరిజనులకు పెద్దకులాల వారితో సమానంగా పవేశం లభించింది అయన అన్నారు

ఈ నెల 80న పారంభమయే గాంధి నిర్వాహణవారోత్సవాల సందర్భంగా మరోసారి అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అయన అన్నారు

ఆహార రంగంలో ఆందోళన లేదని జగజీవన్ రామ్ వెల్లడి

కలకత్తా, జనవరి 10 (పి.టి.ఐ)

ఆహార రంగంలో గత ఏడిలలో ఉన్నంత ఆందోళన ఇప్పుడులేదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు

ఢిల్లీనుండి ఇక్కడకు రాగానే విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడినప్పుడు అయన అలా అన్నారు

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వాహక బోర్డు

హైదరాబాద్, జనవరి 10 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజిమెంటు బోర్డుకు విధానపరిషత్తు సభ్యులు [illegible] కృష్ణారావు [illegible] రామ్‌దేవ్‌రెడ్డిని విధానపరిషత్తు సభ్యులు ఎన్నుకొన్నారు.

అరబ్ దేశాలకు అమెరికా బెదరింపుపై కిసింజర్‌కు ఈజిప్టు లేఖ

బీరుట్, జనవరి 10 (ఎ.ఎఫ్.పి)

చమురు ఉత్పత్తిచేసే దేశాలమీద అమెరికా సైనిక చర్య తీసుకునే అవకాశాలపై అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌తో ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు నేడు ఒక ఈజిప్టు నాయకుడు వెల్లడి చేశారు

చమురు ఉత్పత్తిచేసే దేశాలు పారిశ్రామిక దేశాల కుతుజనులపై పక్షంలో అమెరికా సైనికంగా జోక్యం చేసుకొనవలసి రాగలదని డాక్టర్ కిసింజర్ గతవారం ప్రకటించడం విచారకరమని ఈ జిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ బీరుట్ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

బిజినెస్‌వీక్ అనే పత్రిక డాక్టర్ కిసింజర్ పకటనను పదుటించిన మీద ఈజిప్టు పభుత్వం అయనకు ఒక లేఖ వాసిందని అలేఖలోని అంశాలను తరువాతి వెలడిచేస్తామని ఈజిప్టు అధ్యక్షులు తెలిపారు.

చమురు ఉత్పత్తిచేసే దేశాలపై అమెరికా సైనిక చర్యకు తలపడితే అమెరికా నెలకొల్పిన చమురు కర్మాగారాలను ధ్వంసం చేస్తామని సాదత్ హెచ్చరించారు

చమురు ఉత్పత్తిచేసే దేశాలపై అమెరికా సైనిక జోక్యానికి సాహసిస్తే పూర్తి అరబ్ పపంచంపై దాడిగా భావించగలమని అల్జీరియా అధ్యక్షులు హౌరీబో మెడియన్ చేసిన పకటనను సాదత్ ప్రస్తావిస్తూ ఆయన పకటన పూర్తి సంతృప్తికరంగా లేదని అన్నారు.

పతంగీల ఎగురవేతపై నిషేధం : పోలీస్ కమిషనర్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

రోడు పబ్లిక్‌స్థలాలలో పతంగీలను ఎగురవేయడాన్ని నిషేధిస్తూ నగరపోలీస్ కమిషనర్ నేడు ఉత్తర్వు జారీచేశారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించినవారు శిక్షింపబడుతారు ప్రజలు సహకరించి పతంగీల కారణంగా జరిగే ప్రమాదాల నివారణకు తోడ్పడాలని అయన కోరారు.

మత్తుమందిచ్చి ధనికులను హత్యచేసిన ముఠాలో నలుగురికి మరణశిక్ష

మరి నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

మద్రాసు, జనవరి 10 (పి.టి.ఐ.)

డ్రగ్ మర్డర్ కేసుగా ప్రచారంలోకి వచ్చిన హత్యకేసులో సెషన్స్

ఎం. బి. బి. ఎస్.

జనవరి 15వ తేదీ నుండి నూతన కోర్సులు ప్రారంభింపబడనున్నవి. ఉదయము మరియు సాయంత్రం తరగతులు గలవు. బాలికలకు ప్రత్యేక తరగతులు గలవు.

రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు.
ఫోను: 51577

(Khan & Sons)

బి ఏ బి కామ్, బి ఎస్సీ,
పార్టు I మరియు II
మార్చి'75, అక్టోబరు'75
తరగతులు ప్రారంభింపబడినవి
ఉదయం తరగతులు బాలికలకు మాత్రమే
సాయం తరగతులు బాలికలకు మరియు బాలురకు వెంటనే చేరండి
రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు. ఫోను 51617

(Khan & Sons)

బహిరంగ ప్రకటన

నా కియింటు శ్రీ డి నారాయణ హైదరాబాదు బోలక్‌పూరిలో గల నెం 1-4-429 నుండి 481 (దొడ్డి మినహాయించి) ఇంటిని యజమానురాలగు శ్రీమతి పరిపాలీ నుండి కొనుటకు అంగీకరించి ధరావతు పైకాన్ని గూడా చెల్లించినాడు మరియు అమ్మకపు దస్తావేజులు త్వరలో అమలు పర్చబడును.

పై ఆస్తిపై ఋణములు, దస్తావేజులు, క్లయిములు లేదా ఆస్తి వున్నయెడల అట్టి వానిని సంబంధించిన డాక్యుమెంటుతో వారాపూర్వకంగా దిగువ చిరునామాకు నాకు 7 రోజులలోగా అందజేయవలెను. లేనట్లయితే ఆ తదుపరి ఏ క్లయిములకు సంబంధించి ఎట్టి విచారణ లేకుండా అమ్మకపు దస్తావేజులు రిజిస్టరు చేయబడును.

ఎల్. కె శ్రీనివాసరావు
అడ్వొకేట్
4-5-485, సుల్తాన్‌బజార్,
హైదరాబాదు-1.
టెలి: 58654

(R-6602)

పొంగల్ మరియు సంక్రాంతి పండుగలకు

ప్రతిరోజు క్రొత్త స్టాకు వస్తున్నది!
మిల్లు రేటుకు మేలైన చీరెలు ఖరీదు చేయండి!
మార్కెట్ రేటుకంటే తక్కువ!

అఖిలభారత చీరెలఎగ్జిబిషన్

అఖిల భారత చీరెల తయారీదార్ల గొప్ప సంచార యూనిట్

వేళలు:- ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు (మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు లంచి విరామం) వారపు సెలవు లేదు

ప్రదేశం:- నియో మైసూర్ కేఫ్ కాంపౌండ్
నాంపల్లి స్టేషనరోడ్, హైదరాబాద్.

గమనిక: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన, హైదరాబాద్‌లో మా స్టాల్ లేదు

టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము బాలానగరు
తా॥ పశ్చిమ, జి॥ హైద్రాబాదు (ఆం ప్ర)
తేది: 7-1-1975

క్రమ సంఖ్య	పని పేరు	ఎస్టిమేటు రూపాయలు	ధరావతు మొత్తము రూ॥ పై
1.	హరిజన వాడలో మంచినీటిబావి నిర్మాణము.	2000	50-00
2.	రాజు కాలనీలో పబ్లిక్ మంచినీటి బావి నుండి ఇంటి నెం. 5-74 వరకు మురుగు కాలువ నిర్మాణము	4900	122-50
3	రాజు కాలనీలో గాంధి విగ్రహము నుండి రాజేంద్రయ్య హోటల్ వరకు మురుగు కాలువ నిర్మాణము.	1800	45-00
4.	రాజేంద్రయ్య హోటల్ నుండి ఇంటి నెం. 5-77 వరకు మురుగు కాలువ నిర్మాణము	3250	81-25
5.	ఇంటి నెం. 5-77 నుండి అగారెడ్డి ఇంటి వరకు మురుగు కాలువ నిర్మాణము	3250	81-25
6	ఇంటి నెం. 6-65 నుండి 7-49 వరకు మురుగు కాలువ నిర్మాణము.	1100	27-50
7.	ఇంటి నెం 7-49 నుండి 7-28 వరకు మురుగు కాలువ నిర్మాణము.	1800	45-00
8.	ఇంటి నెం. 8-41 నుండి 8-31 వరకు మురుగు కాలువ నిర్మాణము	2700	67-50
9.	ఇంటి. నెం. 8-60 నుండి 8-84 వరకు మురుగు కాలువ నిర్మాణము	2500	62-50
10	పబ్లిక్‌బావి నుండి ఇంటి. నెం. 5-74 వరకు మొరము రోడు వేయుటకు.	1000	25-00
11.	షేక్ మూసా ఇంటి. నుండి మహ్మద్ శరీఫ్ ఇంటి వరకు మురుగు కాలువ నిర్మాణము.	1500	37-50
12.	అబుల్ రహమాన్ ఇంటి నుండి రామారావు ఇంటివద్ద గల బావి వరకు మురుగు కాలువ నిర్మాణము.	1600	40-00
13.	పులి లక్ష్మమ్మ ఇంటి నెం. 1-1 నుండి రాజు కాలనీ రోడు వరకు డాంబరు రోడు వేయుట.	5000	125-00
14	గ్రామ పంచాయతీ ఆఫీసు నుండి ప్రభుత్వ హైస్కూలు వరకు డాంబరు రోడు వేయుట.	3000	75-00
15	ఇంటి నెం. 5-68 నుండి 5-71 వరకు మురుగు కాలువ నిర్మాణము	1500	37-50
16.	రాజు కాలనీలో కమ్యూనిటీహాలు నిర్మాణము	10,000	250-00
17.	హరిజన బస్తీ బాలానగరులో కమ్యూనిటీ హాలు నిర్మాణము	10,000	250-00
18.	రాజు కాలనీలో పురుగుదొడ్డి నిర్మాణము	5000	125-00
19.	రాజు కాలనీలో మరుగుదొడ్డి నిర్మాణము	5000	125-00

గమనిక :- పై పనులు పూర్తి చేయుటకు కావలసిన వివరములు కార్యనిర్వాహక అధికారిగారి నుండి తెలుసుకోగలరు. టెండరు తేది: 15-1-1972 మధ్యాహ్నము గం॥ 4వరకు స్వీకరించబడును అదేరోజుమధ్యాహ్నము గం. 5కు టెండరు పరిశీలింపబడును టెండర్లను అంగీకరించుటకు గాని, తిరస్కరించుటకుగాని ఎట్టి పరిస్థితిలోనైనా పంచాయతి కమిటీకు అధికారముండును.

ఎస్ బాబయ్య
సర్పంచు
గ్రా॥ పం॥ బాలానగర్

డి.ఏ. సమస్య ఇంకా నిర్ణయం కానిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 10 (పిటిఐ)

అన్ని రంగాలపై విస్తృతమైన ప్రభావాన్ని చూపగల కరువు భత్యం సమస్య పరిష్కారం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి నిర్ణయానికి రాలేదు ఈ విషయమై ఒక నిర్ణయాన్ని గైకొనడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ శ్రీ ఎస్ మధుసూదనన్‌లతో కూడిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రతినిధివరం ఒకటి నిన్న ఉదయం ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంను కలసి ఈ విషయాన్ని చర్చించింది.

అర్థశాఖ శ్రీ వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళడానికిముందే ఈ విషయమై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించాలని ప్రతినిధివరం కోరింది.

కరువు భత్యం సవరింపు విషయంలో త్వరలో నిర్ణయం గైకొనడానికి ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు శ్రీ బెనర్జీ తెలియజేశారు

కరవు భత్యం హెచ్చింపు విషయంలో ప్రభుత్వం వారిచే అలస్యంచేసే పక్షంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఉద్యమాన్ని ఉధృతం చేయవలసి వస్తుందని తాను అర్థశాఖ మంత్రికి చెప్పినట్లు శ్రీ బెనర్జీ పేర్కొన్నారు.

చిప్పలతుర్తి గ్రామ సర్పంచ్‌కు జైలుశిక్ష

మెదక్, జనవరి 10

గ్రామపంచాయతి నిధుల దుర్వినియోగం చేశాడనే ఆరోపణపై నర్సాపూర్ మండలంలోని చిప్పలతుర్తి గ్రామపంచాయతి సర్పంచ్ జి. కిష్టయ్యకు కోర్టు 8 నెలలు జైలుశిక్ష 3 వందల రూపాయల జరిమానా విధించినది.

జరిమానా చెల్లించనిపక్షంలో ఆయన మరోనెల జైలుశిక్ష అనుభవించవలసి వుంటుంది.

వంగవీటి రాధ హత్య కేసులో 40 మందిపై అభియోగం

విజయవాడ జనవరి 10 (పిటిఐ)

వంగవీటి రాధాహత్య కేసుతో సంబంధం కలదని 17 మందిని విజయవాడ నూలుగడ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పోలీసులు నేడు హాజరు పరచారు.

పోలీసులు దాఖలుచేసిన ప్రాథమిక చార్జిషీటులో మొత్తం 40 మందికి ఈ హత్యతో సంబంధమున్నదని, ఇంకా 28 మంది పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు.

చార్జిషీటు దాఖలు చేయడానికి కేసును ఈనెల 24వ తేదీకి వాయిదావేశారు. నవంబరు 24వ తేదీన రాధహత్య జరిగినది.

సికిందరాబాద్ కుట్రకేసు:

పోలీసులు ఏమీ నిర్వహించలేదు

అప్రూవర్ కమల వాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జనవరి 10

నగరమేజిస్ట్రేటు శ్రీ వెంకటరావుకోర్టు సికిందరాబాద్ కుట్రకేసు విచారణ సందర్భంలో అప్రూవర్ శ్రీమతి కమలను నిందితుల న్యాయవాది శ్రీ పి వెంకటేశ్వర్లు బుధవారం గురువారం రెండు రోజులు క్రాసుపరీక్ష చేసారు.

జైలులో నిరాహారదీక్ష చేస్తున్నందువల్ల ఎనిమిది మంది నిందితులు కోర్టులో హాజరు కాలేక పోయారని నిందితుల అడ్వొకేట్ శ్రీ వెంకటేశ్వర్లు తొలుతనే మెజిస్ట్రేటుకు తెలియజేసారు.

వాలుగవ అప్రూవర్ శ్రీమతి కమల తనను అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తొలుత నర్సాపేట మేజిస్ట్రేట్ ఎదుట ఇచ్చిన వాఙ్మూలంలో అప్పుడు జ్ఞాపకం ఉన్న విషయాలు చెప్పానని అప్పుడు జ్ఞాపకం రాని విషయాలు ఆ తరువాత గుర్తుకు వచ్చినందువల్ల వరంగల్‌లో జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు ఎదుట ఇచ్చిన వాఙ్మూలంలో చెప్పానని అన్నారు

ఇప్పుడు హైదరాబాద్‌కు రైలులో వచ్చానని నాంపల్లిస్టేషన్‌లో దిగానని సికిందరాబాద్‌లో హోటల్‌లో బసచేశానని హోటల్ బిల్లుతన భర్త చెల్లించారని పోలీసులు చెబుతున్నారన్న మాటనిజంకాదని ఆమె చెప్పారు

గురువారంనాడు నిందితుల అడ్వొకేటు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తనకూ తన భర్తకు ఈ సమాధానాలన్ని సి ఐ డి అధికారులు నేర్పారన్న వాదనను నిరాకరించారు

అరెస్టయిన తరువాత ఇంతకు ముందు హైదరాబాద్ వచ్చామన్నమాట నిజంకాదని కేసు విచారణ ప్రారంభమైనప్పుడు ఈ కేసు కోసం మాత్రమే తాను తన భర్త హైదరాబాదు వచ్చామని ఆమె అన్నారు

ఏ నెలలో ఏ తేదీన పోలీసులు తమను అరెస్టుచేశారో, ఆ తరువాత తమ ఇంటికి వచ్చారో తనకుగుర్తులేదని ఆమె అన్నారు.

ఒకటి తరువాత ఒకటి పోలీసు సేవనకు తప్పుతున్నప్పుడు అదరలోనే తాము అప్రూవరు కావడానికి అంగీకరించామన్న అభిప్రాయంకూడా తప్పనీ ఆమె అన్నారు.

చంచల్‌గూడా సెంట్రల్ జైలులో, సికిందరాబాదు జిల్లా జైలులో ఇదివరకు నిరాహారదీక్ష సాగిస్తున్న నిందితులపట్ల సంఘీభావ సూచకంగా సెంట్రల్ జైలులోని శ్రీ కొండా వెంకటయ్య శ్రీ యాదవ రెడ్డి సికింద్రాబాద్ జైలులోని శ్రీ వెంకటయ్య నిరాహారదీక్ష ప్రారంభించినట్లు తెలియజేస్తూ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసారు.

తాను కూడా బుధవారం నాటి నుండి నిరాహారదీక్ష సాగిస్తున్నట్లు శ్రీ రోశయ్య అను నిందితుడు ఒక పిటిషన్‌లో తెలియజేశారు

శ్రీయుతులు కోటేశ్వరరావు, మధుసూదనరావు, కె. నారాయణరెడ్డి నిరాహారదీక్ష చేపట్టినట్లు మరో పిటిషన్‌లో తెలియజేసారు కేసు 26వ తేదీకి వాయిదా పడింది.

మల్యాలలో రేపు సి. నారాయణరెడ్డికి సన్మానం

కరీంనగర్, జనవరి 10

ఈనెల 12వ తేదీన మల్యాలలో సుప్రసిద్ధ అక్షరోదయ కవి శ్రీ సి. నారాయణ రెడ్డికి సన్మానం జరుగుతుంది.

సన్మానానంతరం కవి సమ్మేళనం జరుగుతుంది. ఈ కవి సమ్మేళనంలో శ్రీయుతులు తిరుమల శ్రీనివాసాచార్యులు బోయినిపల్లి వెంకట్రామారావు, గట్ల జనార్దన్ రెడ్డి, అందె వెంకటాజం, కొలిపాక సంపత్కుమారాచార్య, వి. కేశవరావు, దెప్పాల రామకృష్ణారావు మలయశ్రీ, నల్లాన్ చక్రవర్తుల వేదాంతాచార్య, పురాణ రామచంద్ర చొప్పకట్ల చంద్రయ్య, పింగళి బారెడ్డి కనపర్తి లక్ష్మీనర్సయ్య, ఎన్. వి మురళి మనోహర్‌రావు, గ రెపల్లి సత్యనారాయణ రాజు, కమలా మనోహర్‌రావు ప్రభృతులు పాల్గొంటారు

బగ్దాద్‌లో 18 నుండి ఇరాక్ భారతసంయుక్త కమిషన్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10 (పి టి.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 18న బగ్దాద్‌లో సందర్శించడానికి ముందుగానే భారత ఇరాక్ సంయుక్త కమిషన్ సమావేశం బగ్దాద్‌లో జరుగుతుంది.

భారత ఇరాక్‌ల మధ్య ఆర్థిక సాంకేతిక పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడానికి ఏర్పరచిన ఈ కమిషన్ జనవరి 14 నుండి 16 వరకు సమావేశమవుతుంది. ఈ కమిషన్‌కు భారతసహ అధ్యక్షులు పి లోలియం. కేమికల్సు మంత్రి కె డి మాలవీయ ఇరాక్‌సహ అధ్యక్షులు అబ్దులజలీలచుసీఫ్ ఈ కమిషన్ సమావేశానికి ముందు 11 నుండి 12 వరకు అధికారస్థాయి సమావేశం జరుగుతుంది

రాగి తీగను అపహరిస్తున్న ముఠా అరెస్టు

పెద్దపల్లి, జనవరి 10

పెద్దపల్లి, సుల్తాన్‌బాద్, రామగుండం, జనగామ, గోదావరిఖని మొదలైన ప్రాంతాలలో రాగి తీగను అపహరించిన అరుగురు వ్యక్తులుగల ముఠాను ఇక్కడ పట్టుకొన్నారు

ఈ ముఠా నాయకుడు పెర్క శంకర్ దొంగిలించిన తీగను ఇటీవల ఇక్కడ విక్రయించడానికి యత్నించిన సందర్భంలో పోలీసులు అతడినిపట్టుకొన్నారు

అతడు ఇచ్చిన సమాచారంపై మిగతా వారినికూడా అరెస్టు చేశారు. వారి దగ్గర ఉన్న రాగితీగనుస్వాధీనం చేసుకొన్నారు.

ఈ ఆరుగురిని కోర్టు విచారణలో ఉంచారు.

సిటి ఇంజనీరు కార్యాలయము

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
తుడిఖానా, హైదరాబాదు-ఆం. ప.

టెండరు ప్రకటన

నెం 28 తేది 7-1-75

దిగువ తెల్పిన పనులకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి స్పెషల్ ఆఫీసరు, ఎంసిహెచ్ విరునామాకు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునకు సీలువేయబడిన టెండర్లు 22-1-1975వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లుగా కోరబడుచున్నవి. అవి అదే రోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును. ఆన కిగల కంట్రాక్టరు వ్రాతపూర్వకంగా దిండరు ప్రాంతంకై సిటి ఇంజనీరు ఎంసిహెచ్ వారికి దరఖాస్తు లేకూ టెండరు షెడ్యూలు ఖరీదున స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో గేదా ఎంసిహెచ్ బ్రాంచిలో హెడ్ ఆఫ్ ఎ III-8కు చెల్లించి సదరు చలానును ప.పి 15-1-1975 తేదీలోగా పొంద వచ్చును

టెండర్లను పృచ్ఛంగానూ, తప్పులు లేకుండా వ్రాయాలి. తక్కువ టెండరును అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసర్ బాధ్యులు కారు. టెండరు షెడ్యూలును ఎంసిహెచ్ ఇంజనీరింగ్ సెక్షన్‌నుండి 20-1-1975 తేదీలోగా పొందవచ్చును

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	2½% ధరావతు మొత్తం	పూర్తి చెయుటకు గడువు	టెండరు ఖరీదు
1.	వార్డు నెం. 18లో. ఇట్టల్ మండలో అజీజియా హైస్కూలు వద్ద ప్రసుతంగల ఆస్ఫాల్ట్ రోడ్డు మెయింటనెన్స్.	13 200/-	330/-	రెండు నెలలు	రు 5/-

సం/- అనంత కిషన్‌రావు
బి.ఇ.ఎం ఇ (పి హెచ్) ఎం ఐ ఇ.
సిటి ఇంజనీరు, ఎంసిహెచ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

అపరేషన్ డివిజన్, నిజామాబాదు

టెండరు ప్రకటన నెం. 1/74-75

నిజామాబాదు సెంటరులో వివిధ సైజుల ఆర్.సి.సి. పోల్స్‌ను తయారు చేయుటకు 27-1-75వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఈ కార్యాలయమునకు చేరునట్లుగా ప్రతి జతముకు విడి సీలు టెండర్లు దిగువ సంతకం చేసినవారిచే స్వీకరింపబడును. టెండర్లు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు హాజరయ్యే టెండరరు లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	పరిమాణం	ప్రస్తుతం ఉన్న ధర	ధరావతు సొమ్ము	టెండరు ఖరీదు	పనిని పూర్తి చేయుటకు గడువు
1	27 అడుగుల ఆర్. సి. సి పోల్స్ తయారీకి	నిజామాబాదు 500 నెం.	500 నెం.	1650.00	2800.00	నెలలు
2.	24 అడుగుల ఆర్. సి. సి పోల్స్ తయారీకి					

కొటేషన్లను అందచేయుటకు టెండరు స్పెసిఫికేషను కాపీలను డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, అపరేషన్, నిజామాబాదు ఆఫీస్ నుండి 15-1-74 నుండి 27-1-75వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటల వరకు పని స్పెసిఫికేషన్‌కు రు. 10-30 లను డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, అపరేషన్ నిజామాబాద్ పేరిట స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, నిజామాబాద్ బ్రాంచిలో చెల్లించునట్లుగా క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్టును పంపి పొందవచ్చును ఇతరత్రా ఏ విధంగా చేలించినను అంగీకరింపబడదు. టెండరు స్పెసిఫికేషన్‌ను కొన్నవారు మాత్రమే కోట్ చేయాలి.

కె బి ఎస్ రెడ్డి
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు
అపరేషన్, నిజామాబాదు

నిజామాబాదు
ఫోను నెం 6789

ప్రభుత్వ నీటి వనరుల జాబితా ప్రకటన

హైదరాబాద్ జనవరి 10 (పిఆ)

మాగాణి భూములపై అదనపు శిస్సు విధించూ రాష్ట్ర గవర్నర్ జారీచేసిన ఆదేశాలనుసారం రాష్ట్రంలో గల వివిధ ప్రభుత్వ నీటి వనరుల జాబితాను ప్రభుత్వం ఒక అసాధారణ గెజెట్టుద్వారా ప్రకటించింది. ఇందుకు అభ్యంతరాలున్నవారు ఈ ప్రకటన వెలువడిన 30 రోజులోగా అప్పీలు దాఖలు చేసుకోవచ్చును.

ఈ జాబితా ప్రభుత్వ నీటి వనరులతో సేద్యం చేసున్న భూములపై అదనపు శిస్సు విధిస్తారు

తెలంగాణా ప్రాంతం

మహబూబ్‌నగర్ జిల్లా: రాజోలిబండ మళ్ళింపు పథకం, దిండి ప్రాజెక్టు, కోయిల సాగర్ ప్రాజెక్టు, సరళాసాగర్ ప్రాజెక్టు, ఉత్కచెట్టవాగు ప్రాజెక్టు (త్వరలో పూర్తి కానున్నవి)

ఖమ్మంజిల్లా: పాలేరు, వైరా, యల్ టి చేతపల్లి, లంకసాగర్, నాగార్జునసాగర్, ప్రాజెక్టులు, యల్ టి. బయ్యారం.

కరీంనగర్ జిల్లా: మున్నేరు, శనిగారం, పోతంపాడు ప్రాజెక్టులు

వరంగల్ జిల్లా: రామప్పచెరువు పాకాల చెరువు, లక్నవరం ప్రాజెక్టు, సాలిబాగు ప్రాజెక్టు.

నల్గొండజిల్లా: అసిఫ్‌నహార్, పెండ్లి పాకాల, పుటుకూరు, మాడిపల్లి, మూసీ, భీమునిపల్లి, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు.

హైదరాబాద్‌జిల్లా: జూలిపల్లి, లక్ష్మీపూర్, కోటిపల్లివాగు ప్రాజెక్టులు.

ఆదిలాబాద్‌జిల్లా: కడెం, స్వర్ణ (పూర్తి కానున్నది) ప్రాజెక్టులు భానాపూర్ కాలువ

నిజామాబాద్‌జిల్లా: నిజాంసాగర్ పోచారం, రామడుగు పోచంపాడు ప్రాజెక్టులు

మెదక్‌జిల్లా: మహబూబ్‌నహార్, పోచి నహార్, నల్లవాగు ప్రాజెక్టులు,

ఆంధ్ర ప్రాంతం

శ్రీకాకుళంజిల్లా: నాగావళినది, నాగావళి కుడికాలువ, వేగావతి ఆనకట్ట. సీతానగరం ఆనకట్ట, నారాయణపురం ఆనకట్ట, ఒట్టిగెడ్డ రిజర్వాయర్ (పూర్తి కానున్నది) పడిగం ప్రాజెక్టు

తూర్పుగోదావరి: గోదావరి డెల్టాపద్ధతి, ఏలేరునది, పోలవరం ద్వీపం ప్రాజెక్టు. పంప్ రిజర్వాయరీ.

పశ్చిమగోదావరి: గోదావరి డెల్టా, కృష్ణాడెల్టా పద్ధతి, బండకట్టు కాలువ (పునర్నిర్మాణంలో ఉన్నది.)

విశాఖపట్నంజిల్లా: తాటిపూడి కాలువ, దెంకాడ ఆనకట్ట, గంభీరంపేట్ట రిజర్వాయర్, వరాహ రిజర్వాయర్, తాండవ రిజర్వాయర్ (సగం పూర్తి అయినది.)

కృష్ణాజిల్లా: కృష్ణాడెల్టాపద్ధతి, మునిఏరు నది పద్ధతి, పకాశం బేరేజ్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు.

గుంటూరుజిల్లా:- కృష్ణాడెల్టా పద్ధతి రెండేపర్లు మురుగుకాల్వపథకం, గుంటూరు కాల్వ (పూర్తి అవుతున్నది.) నాగార్జున సాగర్ ప్రాజెక్టు.

పకాశంజిల్లా:- కృష్ణాడెల్టా పద్ధతి, పేర్నమిట్టపాలెం ఆనకట్ట పద్ధతి, మోపాడు రిజర్వాయర్, కంబంచెరువు, రాళ్ళపాడు రెండవదశ, పాలేరు రిజర్వాయరు, ఉప్పుటేరు దిగువ ఆనకట్ట, పాలేరు-బిట్రగుంట పథకం, నక్కలగండి రిజర్వాయర్, వాగారున సాగరు ప్రాజెక్టు

నెల్లూరు జిల్లా: పెన్నారు నదీ కాలువ, ఆనంతసాగరం చెరువు, నక్కలగండి రిజర్వాయర్, రాళ్ళపాడు ద్వితీయదశ, కణుపూరు కాలువ (పని సాగుతోంది)

చిత్తూరు జిల్లా: మల్లిమడుగు, కాళంగి బహుదారి రిజర్వాయర్లు, సిద్ధలగండి పాజెక్టు, స్వర్ణముఖి, అరణియార్ ఆనకట్టలు.

కడప జిల్లా: కెసి కాలువ, దేవిపి హైలెవెల్ కాలువ ప్రథమదశ, పాగిలేరు పద్ధతి దిగువ పాగిలేరు పాజెక్టు. పింద పాజెక్టు, పులివెంద ప్రాజెక్టు (పని సాగుతోంది)

అనంతపూర్ జిల్లా: దేవిపి హైలెవెల్ కెనాల్ ప్రథమదశ, ద్వితీయ దశ, పెన్నారు-కుముద్వతి ప్రాజెక్టు, భైరవాని తిప్ప, ఎగువ పెన్నార, చెన్నరాయస్వామి గుడి, విద్యాధిణ్యస్వామి గుడి ప్రాజెక్టులు

కర్నూలుజిల్లా: దేవిపి లోలెవెల్ కాలువ కెసి కాలువ, జుర్రేరు ప్రాజెక్టు గాజుల దిన్నె ప్రాజెక్టు (పని సాగుతోంది)

స్టేట్ బ్యాంక్‌లో యోగాసన ప్రదర్శన

హైదరాబాద్ జనవరి 10

స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఉద్యోగుల కార్మిక కిడోత్సవాల బహుమతి ప్రదాన సభ ఈ నెల 8వ తేదీనాడు జరిగినప్పుడు యోగాసన రత్న శ్రీ యశ్వంతసిన్హా యోగాసన ప్రదర్శన జరిపారు ప్రధాన జనరల్ మేనేజర్ శ్రీ కె. టి శాండిల్య ముఖ్యఅతిథిగా హాజరయారు. శ్రీ జి. కె అహలువాలియా అధ్యక్షత వహించారు శ్రీ యశ్వంత సిన్హాను ఉచితరీతిని గౌరవించారు.

మెడికల్ కోర్సు ఎంట్రెన్స్ పరీక్షఫీజు వసూలు కూడదని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

వైద్య కోర్సులలో ప్రవేశానికి జరిపే ఎంట్రెన్స్ పరీక్షకు పరీక్షఫీజు వసూలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర విద్యార్థుల కార్యాచరణ కమిటీ కార్యవర్గం విమర్శించింది

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేద విద్యార్థులకు భారమైనదని ప్రయాణ వసతి భోజనఖర్చులు వారికి తలకుమించిన భారంకాగలదని ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకొని పరీక్షఫీజు వసూలు చేయడాన్ని మానివేయాలని విద్యార్థుల కార్యాచరణ కమిటి అధ్యక్షులు సురేందర్ ఎన్. చౌదరి కోరారు.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

ఆదివారం 12-1-1975

ప్రసారము 1

ఉ॥ 6.00వందేమాతరం 6.02మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి రంజని 6.40 సూక్తిమంజరి 6.45 వార్తలు 6.55 జిల్లా వార్తల తుదరం 7.50 అంగ్ల సమ్మేళనం 7.15 అమరవాణి: సంస్కృత కార్యక్రమము 7.30 సుతిమాల 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 నగరవాణి 8.20 కర్ణాటక సంగీతం 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తాలేఖ 9.10 కర్ణాటక సంగీతం 9.30 మీరు కోరిన పాటలు 10.02 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.25 పాడి.పంట 1.30 రంగవల్లి 1.59 వాతావరణ సూచన 2.10 బాలవినోదం 3.00 నాటిక (విజయవాడ నుండి రిలే) 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5.30 జె వి. ఎస్ రావు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడప మాత్రం) 6.25 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామసీమలు 6.55 మాటా మంతి 7.15 ఇలా వాకిలి 7.40 పేద్ద సమాచారం 7.45 నడుస్తున్న చరిత్ర 7.55 ఈ మాసపు పాట 8.00 వాద్యగోష్ఠి 8.15 వికాస తరంగిణి 8.30 జానపద గేయాలు 8.55 లలిత సంగీతం 9.15 భారత భారతి 9.30 హరికథ (విజయవాడనుండి రిలే) 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6.30వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వర అల్లా తేరోనామ యువతాలి: 7.05 హిందూస్తానీ సంగీతం 7.20 ఆంగ్లములో కార్యక్రమము 7.30 చిత్రసీమ 7.50 వినువీధులు 8.10 పిల్లగానే 8.20 నాటిక 9.00 గీత్ ఫుట్లిస్, ఖయ్యాలీ 9.30 బజ్నీలు కేలియే 10.00 జె వి. ఎస్. రావు 11.00 ప్రసారం సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1.45 వాద్య సంగీత్ 2.00 పిల్లిగానే 2.20 స్కెచ్ (ఉర్దూ) 2.30 బహినోన్ కేలియే 3.02 ప్రసారం సమాప్తి.

ప్రసారము 3

సాయంవాణి: 5.30కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.10 ఇంద్రధనుస్సు 6.30 ఉరూ కార్యక్రమం 7.05 జానపద గేయాలు 7.30 పాశ్చాత్య సంగీతం 7.50 పిల్లిగానే 8.05 సరం 8.35 సుగం సంగీత్ 9.00 అంజాద్ అలీఖాన్: సరోద్ 9.30 నవరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

ఆదిలాబాద్ కలెక్టర్ మంజిలాపూర్ సందర్శన

నిర్మల్, జనవరి 10

జిల్లాకలెక్టర్ శ్రీ గోవిందర్ ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటి ఇటీవల నిర్మల్ సమితిలోని మంజిలాపూర్ గ్రామ పంచాయితీని సందర్శించింది

జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయితీ ఈ గ్రామాన్ని ఎంపికచేసే విషయాన్ని పరిశీలించే నిమిత్తం కమిటి ఈ గ్రామాన్ని సందర్శించింది.

ఈ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యాన గ్రామ పంచాయితీకి నూతన భవనాన్ని నిర్మించారు దీనికోసం ప్రజలు 16వేల రూపాయలను విరాళంగా దుఖిచ్చారు.

కాంతినగర్ హౌసింగ్‌సొసైటి

హైదరాబాద్, జనవరి 10

కాంతినగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటి సర్వసభ్య సమావేశం 11వ తేదీ శనివారం ఉదయం పదిగంటలకు దెప్పల్ బజార్‌లోని శ్రీ జయానంద్ (అడ్వొకేట్) కార్యాలయంలో జరుగుతుందని సొసైటి అధ్యక్షులు శ్రీ హబీబుల్లా ఖాన్ తెలియజేస్తున్నారు.

నెయ్యి పొందనున్నారు...

సంక్రాంతికి సంచార నెయ్యి అమ్మకం

స్వచ్ఛమైన విజయ ఘీ-ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉత్పత్తి దిగువ తెల్పిన ప్రదేశాల్లో 1975 జనవరి 11, 12 తేదీలలో సంచార అమ్మకం గలదు.

'ఏ' మార్గం

1) సికిందరాబాద్ మార్కెట్ (క్లాక్‌టవర్ వద్ద)	ఉ. 10.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు
2) సంజీవరెడ్డి నగర్‌కాలనీ (వాటర్‌టాంక్

చమురు అన్వేషణలో ఇండియాకు తోడ్పాటు

బ్రిటిష్ ఇంధన వ్యవహారాల సహాయ మంత్రి బలోగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ.)

అంతర్జాతీయ వ్యవహారాలలో భారత, బ్రిటన్‌ల మధ్య సన్నిహిత సహకారం ఉండగలదని బ్రిటిష్ ఇంధన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి లార్డ్‌బలోగ్ నిన్న ఇక్కడ తెల్పారు.

సముద్ర జలాలలో సముద్ర అన్వేషణ కృషిలో భారత ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం బ్రిటిష్ నిపుణులు రావచ్చనీ బ్రిటన్ అనుసరించే పద్ధతులు తెలుసుకోవడానికి భారతీయ నిపుణులు బ్రిటన్ సందర్శించవచ్చనీ ఆయన తెల్పారు.

రెండవ, మూడవ ప్రపంచపు ప్రజాకేంద్ర స్వరూప నిర్ణయంలో లార్డ్ బలోగ్ న్యూఢిల్లీ, భారత, బంగ్లాదేశ్‌ల మధ్య సహకారావకాశాలు పరిశీలనకు తాను స్వదేశం వెళ్ళగానే అక్కడి జాతీయ చమురు వ్యవహారాల బోర్డుతో సంప్రదించగలనని ఆయన తెల్పారు.

రాష్ట్రంలో సంస్కృత నాటకోత్సవాలు

కార్యక్రమ నిర్వహణకు సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 10

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం సంస్కృత నాటక ఉత్సవాలను ఆరుప్రదేశాలకు జరుపనగరాలలోని సంస్కృత నాటక శాఖాభిమానులు సంకల్పించారు. 1874లో విజయనగరంలో జగన్నాథ విలాసినీ సభ అనే సంస్కృత నాటక సంఘం ఏర్పరచి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలను శతాబ్ది ఉత్సవాలుగా జరుపాలని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ బాటం శ్రీరాములు గారి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. అదనపు సంస్కృత నాటకోత్సవ శతాబ్ది ఉత్సవ సంగంగా ఏర్పడిన దీనికి ఉపకులపతి ప్రధానాచార్యులు పి.గెట్టి అప్పారావుశాస్త్రి ప్రధాన కార్యదర్శి ఆర్. కృష్ణమూర్తి సహాయ కార్యదర్శి కె. వి. సుందరాచార్యుల సహాయ కార్యదర్శి టి. ఎస్. కె. సోమయాజులు కార్యాలయ కార్యదర్శి.

డాక్టర్ సి. హెచ్. నరసింహాచార్యులు, డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు, శిరోమణి కేశవపంతుల నృసింహశాస్త్రి, కేమూరి సాధ్యక్షమూర్తి, జాగర్లమూడి మొదలగు వారు సలహా సంఘ సభ్యులు.

సికింద్రాబాదులో ఫిబ్రవరి 18న విద్యార్థుల సదస్సు

సికింద్రాబాద్, జనవరి 10

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రాక సందర్భంగా ఫిబ్రవరి 18న సికింద్రాబాద్‌లో సదస్సు జరుపాలని తెలంగాణా విద్యార్థి సంఘం నిర్ణయించింది.

తెలంగాణా విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. రాంచందర్, మానవసేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ జనార్దన్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ, ఈ సదస్సులో తెలంగాణాలోని తొమ్మిది జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఈ నెల 19న రేడియో నుండి ప్రతి జిల్లాలో ఈ సంఘం పనితీరుల ప్రయోజనాలని కూడా తెలియజేశారు.

మిశ్రాహత్యకు బీహార్ ఉద్యమం కారణమనే ప్రధాని ఆరోపణ ఖండన

పాట్నా, జనవరి 10 (పి.టి.ఐ.)

ఎల్.ఎన్. మిశ్రా హత్యకు బీహార్ ఉద్యమమే కారణమనే ప్రధాని ఆరోపణను సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఖండించారు.

ఇతర రాష్ట్రాలకు జరిపిన పరిశీలనలు రాష్ట్రంలో పర్యటించి నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని ఆయన అన్నారు.

పత్రికా విలేకరులనుద్దేశించి మిశ్రా హత్య కేసుపై సి.బి.ఐ. దర్యాప్తు జరుపుతున్నదనీ, ప్రధాని ఆరోపణలోనే సి.బి.ఐ. పని చేస్తున్నదనీ, అయినా దర్యాప్తు పూర్తి అయ్యేవరకూ వేచిఉండకుండా ప్రధాని ఆరోపణలు చేస్తున్నారని నిన్న జరిగిన ఒక పత్రికా ప్రకటనలో ఆయన విమర్శించారు.

ఎరువుల ప్రాజెక్టుకు 11 కోట్లడాలర్ల మేర ప్రపంచబ్యాంకు సహాయం

వాషింగ్టన్, జనవరి 10 (ఎ.ఎఫ్.పి.)

భారతదేశంలో ఎరువుల ఉత్పత్తి పెంచేందుకు దిగుమతులకు తోడ్పడే నిమిత్తం 1090 లక్షల డాలర్లమేర ప్రపంచబ్యాంకు సహాయం అందబోతున్నట్లు నిన్న ఇక్కడ పత్రికలు తెలిపాయి.

ఉత్తర ప్రదేశ్‌లోని ఫుల్పూర్‌వద్ద ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ సహాయాన్ని వినియోగిస్తారు. ఫ్యాక్టరీలో కొత్తగా 900 ఉద్యోగాలు ఆమ్మోనియా 1500 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది.

2260 లక్షల డాలర్ల వ్యయపరిమితితో కూడిన ఈ పాతికేళ్ళలో 1978లో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. దీనివల్ల రాబోయే మరి 25 లక్షల టన్నుల నత్రజని ఎరువు లభిస్తాయి. 690 లక్షల డాలర్లమేర విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుంది. ప్రస్తుతం కోటి టన్నులకుపైగా ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చించడానికి అవకాశం ఏర్పడుతుంది.

చైనా వెళ్తున్న నాగాలపై కాల్పులు ఒకరి మృతి

షిల్లాంగ్, జనవరి 10 (పి.టి.ఐ.)

నాగాలు దోపాలు చైనా వెళ్ళకుండా విరోధ నిరోధక కార్యక్రమాలు అమలు పరచిన నాగాలాండ్ ఉత్తర్వు నాగాలలో గాలింపు చర్యలు జరుపుతున్న సందర్భంలో సోమవారం నాగాలు దోపాలను నిరోధించడంలో ఉన్నతాధికారులు జరిపిన కాల్పులలో ఒక నాగా మృతి చెందాడు.

ఇరు వందల నాగా దోపాలు కొంత ఉద్యమంలో పాల్గొనాలని పాకిస్థాన్‌కు వెళ్ళి శిక్షణ పొందారని ఆరోపిస్తూ ప్రభుత్వం ఈ సమాచారాన్ని తప్పక తెలిపింది.

నిజామాబాద్ ఆఫీసర్ల క్లబ్బు కార్యవర్గం

నిజామాబాద్, జనవరి 10

నిజామాబాద్‌లోని ఆఫీసర్ క్లబ్బు సభ్యులు సమావేశమై శ్రీ కె.కె. పీరయ్య అధ్యక్షతన కిందటి సమావేశం 1975 జనవరి 5న ఎన్నికలు నిర్వహించారు.

అధ్యక్షుడు శ్రీ బి. కె. పీరయ్య ఉపాధ్యక్షుడు శ్రీ సి. పి. రామస్వామి, కార్యదర్శి శ్రీ బల్లెంకిష్టి, సంయుక్త కార్యదర్శి శ్రీ శ్రీ వాసిరెడ్డి, కోశాధికారి శ్రీ ఎస్. ఎస్. కుమారశర్మ.

బెంగాల్ జూట్ మిల్స్ కార్మికుల సమ్మెపై నేడు త్రిపక్ష సమావేశం

కలకత్తా, జనవరి 10 (పి.టి.ఐ.)

పశ్చిమ బంగాళాలోని 62 జూట్ మిల్లులకు చెందిన 55 వేల 60 వేల మంది కార్మికులు గత 6 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను త్వరలో ముగింపజేసే ప్రయత్నంలో నేడు ఇక్కడ త్రిపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు శ్రమశాఖ కార్యదర్శి ఎం. కె. బాసక్ గోపాల్ దాస్‌గుప్తా పత్రికా ప్రతినిధులకు తెల్పారు.

ఈ సమ్మెను విరమింపజేయడానికి ఇంతవరకు సఫలమైన పరిశీలనలో ఏ పక్షమూ ఒక అడుగు ముందుకు వేయలేదు. ఇరువైపుల నాయకులూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ఉన్నారు. ఇరువైపుల నాయకులు ఒకరి ఆరోపణలు మరొకరు ఖండించుకుంటూ ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ శాఖ

ప్రభుత్వ వ్యాపార మండలి

Rc. No. 8091/74-STC(U)

date 9-1-1975

ప్రభుత్వము నుండి తుని ఆకుల కొనుగోలు చేయడానికి దిండర్లకోరండుమా జారీచేయండని నోటీసు:-

i 8154 నెం. 1975లో అంశ మయ్యే గడువునకు ప్రభుత్వముచే కొనుగోలు చేయబడిన లేక ప్రభుత్వముచే కొనుగోలు చేయబడ లేదు లేక సేకరించబడిన లేదు తుని ఆకులు కొనుగోలు చేయుటకుగాను, ఆం. ప్ర. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల (వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము 1975 మరియు/లేక ఆం. ప్ర. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల (తుని ఆకుల వ్యాపార క్రమబద్ధీకరణ) నియంత్రణలు 1970 కింద నమోదు చేసి కొనబడిన లీడ్ ఉత్పత్తిదారుల నుండి లేక/మరియు తుని ఆకుల ఎగుమతిదారుల నుండి కోరబడిన దిండర్లు కోరబడుచున్నవి.

2. దిండరు షరతులు, నిబంధనలు అగ్రిమెంట్ ప్రతిలో మరియు దిండరు నమూనాలు ఆం. ప్ర. ప్రభుత్వ పారిస్టు అండ్ డూడల్ డిపో-5 నుండి తారీఖు 2-12-1974న జారీ చేయబడిన ఇంక్విరీ నెం. 883 లో తెల్పబడిన దిండరు నోటీసులో ఇవ్వబడిన వారికి, తర్వాత మార్పులతో కూడియుండును.

3. దిండరులు చిన్నతరహా అటవీ ఉత్పత్తుల తునికి ఆకుల వ్యాపార క్రమబద్ధీకరణ చట్టము అమలులో ఉన్న డివిజనల్ అటవీ అధికారికాగా, మరియు ఉన్న రేంజరుల కార్యాలయములో 16-1-1975 పగలు 1 గంట వరకు మరియు కస్టోడియన్ ఆఫ్ పారెస్ట్స్ స్టేట్ కిడ్నీ రిజిస్టర్ హైదరాబాద్ కార్యాలయము నందు 17-1-1975 సాయంత్రము 7 గంటల వరకు స్వీకరించుము.

4. దిండరులు 18-1-1975 ఉదయం 9 గంటలకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ పనివారి కార్యాలయమునందు విప్పబడును.

5. దిండరులు కోరబడుతున్న యూనిట్లు నెంబరులు ఈ కింద ఇవ్వబడినవి.

i ఉమ్మడి సర్కిల్:- యూనిట్లు నెం. 1 నుండి 6 వరకు నుండి 11, 18, 23, 24, 26 నుండి 29, 32 నుండి 34, 39 నుండి 41, 43 మరియు 44

ii నల్గొండ సర్కిల్:- యూనిట్లు నెం. 48, 50, 56, 59, 63, 68, 70, 71, 74, 75, 85, 90, 98 నుండి 99, 109, 112 నుండి 114, 116, 125 నుండి 127, 129, 130, 134, 135 మరియు 139

iii అదిలాబాద్ సర్కిల్:- యూనిట్లు నెం. 148, 153, 164, 166, 167, 170, 180 నుండి 182, 187 నుండి 189, 195, 196, 200, 202, 222, 223, 224, 225, 227, మరియు 229

iv హైదరాబాద్ సర్కిల్:- యూనిట్లు నెం. 234, 236, 239 నుండి 245, 247, 254, 256 నుండి 260, 263, 264, 266 నుండి 268, 273, 275, 277, 279, 287, 289, 293, 296, 307, 308, 315, 316, 322, 325, 326, 327, 329 నుండి 333, 338 నుండి 336, 339 నుండి 340, 342 నుండి 345, 347, 351, 352 మరియు 356

కె. వి. యన్ బాబు
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్
సీటు పేడింగ్ సర్కిల్
హైదరాబాద్, ఆం. ప్ర.

(DIPR-37/CL)

Printed by K. R. Pattabhiram & A for the Proprietor of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nanda gopal L.M.E.E. Editor Gora Sastry

ధర్మ విజయం

మానవజీవితంలోని సమస్యల పరిష్కారానికి సాంఘిక న్యాయానికి పోరాటం సాగించాలని మానవులకి ఆధ్యాత్మికత స్ఫూర్తిని ధర్మాన్ని ఎలుగెత్తి చాటి, న్యాయ, శాంతి, సమతా సిద్ధాంతాల రాజకీయ పోరాటాలకు నేతృత్వం వహించిన శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ మన రాష్ట్రానికి తీసుకొచ్చినదే

ధర్మ విజయం సాహిత్యం—వీరు చదివండి

ఉచిత పుస్తకానికి పి. బి. 1654 సికింద్రాబాద్ 500003.

(Kudali)

పొంగల్ ఆఫరు!

జనవరి 15 వ తేదీ వరకు మాత్రమే!

మా షాపు తెరచినప్పటినుండి మేము ఆఫరేట్లకు అమ్ముతున్నాము 550 రకాలు రకాలలో బాంబేడైయింగ్ వస్త్రాలను కొత్తగా ప్రారంభించబడిన మా షోరూమ్ నుండి నేరుగా కొనుగోలు చేసుకోండి!

అన్నపూర్ణ

ప్రత్యేకింపబడిన బాంబేడైయింగ్ షో రూమ్

1-8-211 రెజిమెంటల్ రోడ్, హైదరాబాద్-20 ఫోన్: 62147

ధరల పెరుగుదల మరుసటి తారీఖు వరకు

మా షాపు ఆదివారం తప్ప అన్ని రోజులు తెరచి ఉంటుంది (12-1-75)

(B.A.P.)

ఆఫరజాల వేలం

1975 జనవరి 12వ తేదీ ఆదివారం సాయంత్రం 10 గంటలకు

హోటల్ ద్వారకా

(ఎదురుగా కార్టన్ హోటల్, 2వ అంతస్తు, రాంబాగ్ రోడ్ సికింద్రాబాద్)

సంబంధించిన వారిని వాడ్డుకోవడానికి ఇష్టపడి, వారి అందరి సమక్షంలో ఆంధ్రా పొందిన మరియు ఇతర ప్రముఖులు శ్రీ ఎస్. కిషన్‌రావు, అధ్యక్షులు, ఇతర ప్రముఖులు, సభ్యులు, తీర్థయాత్రికులు, పాటలు, కమ్మలు, జీవితరుణులు, గంగులు, మిక్సీ ఫ్యాన్లు, మీ వస్తువులు మరియు గాజులు, కడియాలు, వగైరా ఇతర వస్తువులు, ఇంటికి అలంకారాలను బహుమతులు పంపిణీ చేయబడును.

ఆఫరజాలను 1975 జనవరి 12వ తేదీ ఆదివారం రోజు ఉదయం 9.00నుండి తమకి తీసుకొనవచ్చును

(ఈ ఆఫరజాలు కోరే వారు ఇక్కడికి వచ్చి తీసుకోవలెను)

మోహన్‌లాల్ షా అండ్ కంపెనీ, అక్షరిస్టులు

మజాగా, హుషారుగా, కసిగా యవ్వనాన్ని జుర్రుకోండి!

కసిగా దూకవలసిన వయస్సులో నత్తనడకలు నడుస్తున్నాయా? మీ లోపం కాపుకున్న యవ్వనాన్ని జుర్రుకోండి. మీరు మాత్రం ఎందుకు వెనుకబడాలి? వేలకొద్దీ బాలు నెత్తి పూత గల మెరుగు పిల్లలు, నోటి లోపల రసగుళికలు, కాలం చేసారిలా, మీరు చేయరు కాదండి. ఎదగండి తేజంతో, శక్తితో, సింహంగా యవ్వనంతో పుట్టండి.

శక్తివంతమైన జీవనానికి

ఒకాసా

కోర్టో-పార్టా లిమిటెడ్
లండన్-తైపెస్ వారి ఉత్పత్తి
(ప్రతిదీ నోట్ పెట్టి మూత తీసి పిల్చండి)
పేర్కొనబడ్డ అన్ని ఆకుల అందాలకోసం రాయబడ్డది.

OKASA CO.PVT.LTD.,12K Gunbow Street, P. B. No. 396 Bombay-400001



UPSC Advt No. 2

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. Thirteen Station Dirs (Ord Gr), A.I.R., I & B Min. (Posts temp likely to continue indef) 12 posts & 1 post reserved for SC & ST). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: 46 yrs. EQ: (i) II Cl deg of recog univ. (ii) 7 yrs exp of (a) plng & prod of programmes for broadcasting/television in sr or supervisory capacity, or (b) journalism & creative writing in any established newspaper or book publishing firm or Co., or (c) work connected with music, drama etc., or (d) education extension work in different dev fields, or (e) mass media res & mass media campaign; incl 3 yrs' admin exp in supervisory capacity.
2. One Executive Offic/Freight Investigating Offic, DG, Shipping, Bombay (Post temp likely to continue indef). Pay: Rs. 840-40-1000-EB-40-1200 (Revised). Age: 35 yrs. EQ: Deg of recog univ. 5 yrs exp in respon supervisory capacity in Govt office or shipping Co or mercantile firm.
3. One Associate Prof in Prod Engg, Pb Engg College, Chandigarh, Chandigarh Admn. (Post temp likely to continue indef & be retained on pnd basis eventually). Pay: Rs. 800-50-1300/40-1600. Age: 40 yrs & below. EQ: (i) Doct deg in Prod Engg with specialisation in Indstrl Engg. (ii) 3 yrs teaching exp of deg classes. OR (i) Master's deg in Prod Engg with specialisation in Indstrl Engg. (ii) 6 yrs teaching, res, pract or design exp incl 3 yrs teaching exp of deg classes.
4. Three Asstt Dirs (Gr I) (Indstrl & Mngmnt Trg), Industry & Civil Supplies Min. (1 post pnd appt on temp basis, other 2 posts temp likely to continue indef). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: 35 yrs. EQ: (i) Deg in Engg with 1 yr exp in supervisory capacity in monitoring concern of repute. Or Deg from a recog univ/instn. (ii) Post-grad deg or dip in Indstrl Prod Engg or Indstrl/Business Mngmnt or Cost Accountancy followed by 1 yr exp in supervisory capacity in monitoring concern of repute. Or 5 yrs exp in supervisory capacity in monitoring concern of repute incl exp in indstrl mngmnt, trg & consultancy work. Or 7 yrs exp in indstrl mngmnt, trg & consultancy work incl departmental exp in this field as well as teaching exp on managerial subjects.
5. One Master, M.L. 'Bilra', Lakshadweep Admn, Shipping & Transport Min. (Post temp). Pay: Rs. 725-25-825 (Pre-revised) plus usual allowances as admissible under the rules applicable to Central Govt servants working in Islands. Age: 45 yrs. EQ: Cert of Home Trade Master or Mate of Foreign Going Ships, or sev in the Indian Navy.
6. One SSO-II (Metallurgist), Naval HQs, Def Min. (Post temp likely to continue indef). Pay: Rs. 700-60-1250. Age: Ref below 40 yrs. EQ: II Cl deg in Metallurgy. 4 yrs exp in Welding Tech, Alloy Steels, Heat Treatment & operation of Radiographic equipment.
7. One Fire-cum-Safety Offr, Port of New Tuticorin, Shipping & Transport Min. (Post temp likely to continue indef). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: 35 yrs. EQ: (i) Deg of recog univ. (ii) Graduateship or Associate Membership of Inst of Fire Engrs or Advanced Dip of National Fire Service College, Nagpur. (iii) 5 yrs pract exp in respon capacity in Fire Service. (iv) Driving Licence for light & heavy vehicles. (v) First Aid Cert issued by St John Ambulance Association.
8. One Librarian, Films Div, I & B Min. (Post temp likely to continue). (Reserved for SC, will be unreserved if no SC/ST available). Pay: Rs. 550-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: 40 yrs. EQ: (i) Deg of recog univ. (ii) Dip in Lib Sc. (iii) 5 yrs exp in respon capacity in Lib of cinema.
9. One Admin Offr (Civilian) in DG, AFMS, Def Min. (Post pnd appt on temp basis). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: 35 yrs. EQ: (i) Deg of recog univ. (ii) Knowledge of Govt rules & regulations. (iii) 5 yrs exp of admin, accts & estt work in Govt or semi-Govt orgs or in command concern of repute, of which 3 yrs also in supervisory capacity.
10. One Programmer, Office of the Coal Controller, Calcutta (Post temp likely to continue indef). Pay: Rs. 650-25-750-EB-30-900. Age: 30 yrs. EQ: (i) Master's deg in Stat or Maths or Econ (with Stat) or Com (with Stat). Or Deg of recog univ with Maths, Stat or Econ with Stat as a subject plus a recog dip obtained after 2 yrs post-grad trg in Stat. (ii) Trained & qualified as Programmer from the Computer Centre, Deptt of Stat, Delhi or from recog univ/instt. (iii) 3 yrs exp of functioning independently in computer programming & electronic data processing along with 2 yrs exp in stat work involving collection, compilation & interpretation of stat data.
11. Three Sr (Ind Law), Deptt of Social Welfare (Posts temp likely to continue indef). Pay: Rs. 550-25-750-EB-30-900 (Revised). Age: 30 yrs. EQ: (i) Cl Master's deg in Social Work, Econ, Sociology or Social Anthro.
12. One Lecturer (Jr Scale) in Pol Sc, Govt College, Port Blair, Andaman & Nicobar Admn. (Post pnd appt on temp basis) (Reserved for ST, will be unreserved if no ST available). Pay: Rs. 300-25-600 (Pre-revised). Age: 30 yrs. EQ: II Cl Master's deg (with at least 50% marks) in Pol Sc.
13. One Lecturer (Jr Scale) in English, Govt College, Port Blair, Andaman & Nicobar Admn. (Post temp likely to continue indef). Pay: Rs. 300-25-600 (Pre-revised). Age: 30 yrs. EQ: II Cl Master's deg (with at least 50% marks) in English.
14. One Lecturer (Jr Scale) in Bengali, Govt College, Port Blair, Andaman & Nicobar Admn. (Post temp likely to continue indef) (Reserved for SC, will be unreserved if no SC/ST available). Pay: Rs. 300-25-600 (Pre-revised). Age: 30 yrs. EQ: II Cl Master's deg (with at least 50% marks) in Bengali.

CORRIGENDUM

Four Zoologists, Zoological Survey of India, Deptt of Sc & Tech. (UPSC Corrigendum in Advt No. 44 published on 2.11.74). EQ (i) is M.Sc. deg in Zoology instead of M.Sc. in Ecology as advertised earlier. (ii) Some exp of Survey and/or res work on Systematics, Morphology & Ecology (and/or Animal Population/Marine Zoology) of animals especially pertaining to following groups:- For 1st Post: Systematic Zoology (Entomology). For 2nd Post: Mammals & Osteology. For 3rd Post: Systematic Zoology. For 4th Post: Herpetology. Closing date extended to 10.2.75 (24.2.75 for candidates abroad). Those who have applied need not apply again.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE: (i) For Item 2:-19.2.75, (ii) For other items 10.2.75 (24.2.75 for candidates abroad, Andaman, Nicobar and Lakshadweep).

★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item and Advt No.
★ Age on 1.1.75 (age relaxable for displaced persons, SC, ST and Govt. servants unless stated otherwise).
★ Qualifications relaxable at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Application Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Reserved—Reserved; EQ—Essential Qualifications

ఎస్.ఎస్.ఆర్. టుటోరియల్ కాలేజి

బ్యాంకుస్ట్రీట్, హైదరాబాద్, ఫోన్: 56526

ఎం.బి.బి.ఎస్. ఎంట్రెన్స్ టెస్ట్

నూతన కోర్సు

15-1-75 తేదీ నుండి తరగతులు ప్రారంభింపబడును.

మా పాత ఎంట్రెన్స్ విద్యార్థులకు నామినల్ ఫీజుమాత్రమే!

బాలికలకు విడి తరగతులు

మా ఆఫీసు జనవరి 12, 13, 14 తేదీ. లో ఉదయం 9.00 నుండి 12.30 వరకు తెరచి ఉంచబడును

ప్రిన్సిపాల్

(ARTEX)

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

హైదరాబాద్-500040

షార్ట్ టెర్మ్ టెండరు ప్రకటన

(17656/ I-1/74 తేది 8.1.75)

కోకనీర్, గుడవల్లేరు మరియు బుదవరంల వద్ద గల పీడ్ మిక్సింగ్ ప్లాంట్లకు సుమారు 1200 మెట్రిక్ టన్నుల రిఫైండ్ రిస్ బ్రాన్‌ను సరఫరా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి

2. షరతులు మరియు నిబంధనలు టెండరు ఫారంలో సూచింపబడినవి. వీటిని దిగువ సంతకం చేసినవారి కార్యాలయము నుండి 17-1-75 తేదీలోగా పని దినాలలో కార్యాలయపు వేళల్లో రొక్కంగా లేదా మనియార్డరుగా రెండు ఫారాల వెలకు రు. 20 లు ఎక్కౌంట్సు ఆఫీసరుకు చెల్లించి పొందవచ్చును. సీలువేయబడిన టెండర్లు 20-1-75న తేదీ మధ్యాహ్నం 1.00 గంటవరకు స్వీకరింపబడును. మరియు అదే రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును

సం/- మేనేజింగ్ డైరక్టర్

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

హైదరాబాద్-500040

షార్ట్ టెర్మ్ టెండరు ప్రకటన

(2720/ I 1/74 తేది 8.1.1975)

జెమ్మిలో నింపబడిన 1 కి. గ్రా మరియు 2 కి. గ్రా రొండు దిన్నలను ప్యాకింగుకు కొత్తగా టెండర్ కాంట్రాక్టర్లు పెట్టెలను సుమారు 10,000 నెం. ను సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండరు ఆహ్వానింపబడుచున్నవి

2. షరతులు మరియు నిబంధనలు టెండరు ఫారంలో సూచింపబడినవి. వీటిని దిగువ సంతకం చేసినవారి కార్యాలయమును 8 17-1-75 తేదీన గాని లేదా అంతకు లోగా ఎక్కౌంట్సు ఆఫీసరుకు రెండు ఫారాల వెలకు రు. 5-20/-లను రొక్కంగా లేదా మనియార్డరుగా చెల్లించి పొందవచ్చును. సీలు చేయబడిన టెండరు 20-1-75 తేదీ మధ్యాహ్నం 1.00 గంటవరకు స్వీకరింపబడును మరియు అదే రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును

సం/- మేనేజింగ్ డైరక్టర్

సికింద్రాబాద్‌లో నేటి సాయంత్రం నీటి సరఫరా నిలిపివేత

సికింద్రాబాద్, జనవరి 10

స్టార్టర్ పటేల్ రోడ్డు ప్రాంతంలో నీటి సరఫరా కొట్టాలకి మరమ్మతు చేసేందుకు, కార్పొరేషన్ నీరు దాదాపు 1090 లక్షల డాలర్లమేర ప్రపంచబ్యాంకు సహాయం అందబోతున్నట్టు నిన్న ఇక్కడ తెలిపారు.

ఉత్తర ప్రదేశ్‌లోని ఫుల్పూర్‌వద్ద ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ సహాయాన్ని వినియోగిస్తారు. ఫ్యాక్టరీలో కొత్తగా 900 ఉద్యోగులు, అమ్మోనియా 1500 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది.

2260 లక్షల డాలర్ల వ్యయపరిమితితో కూడిన ఈ పాతికేళ్ళలో 1978లో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. దీనివల్ల రాబోయే మరి 25 లక్షల టన్నుల నత్రజని ఎరువు లభిస్తాయి. 690 లక్షల డాలర్లమేర విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుంది. ప్రస్తుతం కోటి టన్నులకుపైగా ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చించడానికి అవకాశం ఏర్పడుతుంది.

తిర్మలాపురంలో యువజనశక్తి బృందర్పాటు

కర్నూలు, జనవరి 10

తిర్మలాపురంలో యువజన శక్తి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. సంగారెడ్డి ఇటీవల వారంలోపల్పనం తెలిపారు.

నిడి ఓ శ్రీ వి. పాండు నాయకు అధ్యక్షత వహించారు

కన్వీనర్ అధ్యక్షుడు శ్రీ ప్రతాపరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ సుధాకర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు

మిశ్రా మృతిపై దర్యాప్తునకు పార్లమెంటరీ కమిటి

ఏర్పాటుకు విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 10 (పి.టి.ఐ.)

ఎల్.ఎన్. మిశ్రా మృతిపై దర్యాప్తునకు పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు జ్యోతిర్మయబాసు కోరారు.

2000 నాటికి ప్రపంచం ఎదుర్కొనే పరిస్థితి

న్యూయార్క్, జనవరి 10 (పి.టి.ఐ.)

ఈ శతాబ్ది ఆఖరునాటికి ప్రపంచ పరిస్థితి అనే అంశంపై అమెరికాలోని ప్రముఖ రాజకీయవేత్తలు జరిపిన పరిశీలన ప్రకారం అమెరికా సంయుక్తరాష్ట్రాలు, బాటిక్ కేంద్రాధిపత్యం, అమెరికా మారక ద్రవ్యమైన డాలర్‌మీదనూ ఇండియాతోసహా మిగతా అన్నిదేశాలూ పరస్పర పరిస్థితులను ఎదుర్కొనున్నయని ప్రముఖ పత్రికా రచయిత జార్జ్ అండర్‌సన్ అన్నారు.

రాష్ట్రాల, రైతాంగమధ్య సంబంధాలు తీవ్రమైన కరువు, ఆర్థిక సంక్షోభాలతో ప్రపంచదేశాలన్నీ ఆందోళనకు గురిఅవుతాయని ఆ పరిశీలన ముసాయిదాలో వారు పేర్కొన్నారు

అమెరికా అధ్యక్షుడు అతని ఉన్నత సలహాదారులకు తోడ్పడడంకోసం తయారు చేసిన ఈ ముసాయిదా పత్రం మూడవ ప్రపంచదేశాల తరువు యుద్ధానికి సన్నద్ధులౌతూ అమెరికా మధ్యప్రాచ్యాన్ని కోరుతాయని, ముఖ్యంగా ఆరేబియన్, లాటిన్ అమెరికాలలో ఇలా పరిస్థితి ఏర్పడుతుందని తెలుస్తున్నది

ఇండియాలో పశ్చాత్యమైన పతనమై మిలిటరీ ప్రభుత్వం ఏర్పడుతుందనీ, ఇండియాలోని ఆహారకొరత, జనాభా పెరుగుదల కారణంగా ఇండియా పాకిస్థాన్‌పైన అరబ్‌దేశాలమీద దాడిచేసే అవకాశాలున్నాయనీ ఆ ముసాయిదా తెలియచేసింది.

ఇప్పటి అధ్యక్షుడుగానూ హెల్పర్‌పోర్ ఉపాధ్యక్షుడుగానూ ఉన్నకాలంలో ఇదే యులూకలిసి ప్రపంచదేశాలపై పరిశీలనకు ఏర్పాటుచేసిన రాజకీయవేత్తల కమిటీ ఈ తీర్మానం రాసింది.

ఈ కమిషన్‌లో అమెరికా ప్రముఖ ఉపాధ్యక్షుడు రాక్‌ఫెలర్, సెనేటు మెజారిటీ నాయకుడు మైక్‌మాన్స్‌ఫీల్డ్, విదేశీ వ్యవహారాల నిపుణులు క్లెమెంటు జె.జోన్స్, పీటర్ పెటింగ్స్‌సెన్ వాల్టర్‌మన్ ఉన్నారు

కమిషన్ పరిశోధకులు డైరెక్టర్ పీటర్ కాంటన్‌మాథం ప్రస్తుత పరిశీలన తరువాత పాతికసంవత్సరాలలో ఉన్నదనీ సమగ్రమైన పరిశీలనకై సమాలోచనం సేకరించడం మాత్రం జరిగిందని అన్నారని పత్రికా రచయిత జార్జ్ అండర్‌సన్ అన్నారు

వెంగళరావుదారులపై మరింత తీవ్రమైన చర్యలకు సన్నాహాలు

రొంబాయి, జనవరి 10 (పిటిఐ)

దొంగరవాణా నిరోధక చర్యలలో రెండవదశ కార్యక్రమం ప్రారంభించేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పి. కె. ముత్తర్ నిన్న ఇక్కడ తెల్పారు.

దొంగరవాణా నిరోధం, విదేశీ మారక ద్రవ్య చట్టం కింద రెండవదశ కార్యక్రమం ప్రారంభిస్తారు ఇంతకుముందు ఉన్న చట